Jyotee FACE POWDER

ఆంధ్రపత్రిక.

మిల్లు స్టోర్సు
బెల్టింగు
VB
వాల్కార్టు బ్రదర్సు

316671

The Andhra Patrika, Madras. } Regd No. 1113. Vol. 33 WEDNESDAY 2nd October 1946 No. 155 వెల ఒకఅణా { Founder: K. Nageswara Rao.

ప్రతి నూలువస్త్ర వ్యాపారాలను స్వయంగా సాగించుటకు ప్రభుత్వాలోచన

దక్షిణపరిషియా కొండజాతుల వారి అంత్యసందేశానికి ప్రధాని సుల్తానే సమాధానం

లెహరాన్, సెప్టెంబరు 30: షిరాజ్ సమీపములో ఉన్న బాండ్ అమీర్ సైనిక కేంద్రాన్ని కుపాక్షీ కొండజాతు లాక్రమించినట్లు వార్తలు వచ్చినవి. బుషైర్ నుండి వార్తలేమీ రావడంలేదు. దక్షిణ పరిషియా అంతటా కొట్లాటలు సంఘర్షణలు సాగుతూ ఉన్నట్లు తెలుస్తున్నది. పరిషియా ప్రధాని సుల్తానే తిరుగుబాటు చేసిన ప్రాంతాలకు ఒక కమిషన్‌ను పంపినాడు. వీరికి కొండజాతుల నాయకుడు 24 గంటల వ్యవధిలో ఒక అంత్యసందేశాన్నిచ్చినట్లు తెలుస్తున్నది. తమ కోరికలను పరిషియన్ ప్రభుత్వం 24 గంటల్లో మన్నింపకపోతే అవసరమైనచర్య తీసుకోవలసి వుంటుందని కొండజాతుల నాయకుడు స్పష్టంగా ప్రకటించాడు. అలా త్వరపడి ఏమిచర్య తీసుకోవద్దని ప్రధాని సుల్తానే ఈ కొండజాతుల నాయకుడుని సార్కరు సందేశం పంపాడు.

సంతృప్తికరమైనట్టి సమాధానం కుదరగలదనే పరిషియన్ ప్రభుత్వాధికారులు భావిస్తున్నారు.

డా॥ రామ్‌మనోహర్ లోహియాగారి అరెస్టు

బెల్గామ్, సెప్టెంబరు 30: సోషలిస్టు పార్టీ నాయకుడైన డా॥ రామ్‌మనోహర్ లోహియాగారిని నిన్న సాయంత్రం 4గం 30 నిముషములకు కోలెమ్‌పద్ద అరెస్టుచేసి ఇవాళ్ప్రొద్దున పాంగిమ్‌కు తీసుకొనిపోవడం జరిగిందని తెలియవచ్చింది. గోవాలో జరుగుతున్న పారస్వాతంత్ర్యోద్యమమును బలపరుచుటకై డా॥ లోహియాగారు గోవాకు ప్రయాణమై వెళ్తుండగా దోవలో ఈ సంఘటన జరిగింది.

ఈజిప్టు కొత్త మంత్రివర్గం

కైరో, సెప్టెంబరు 30: షెరీఫ్ సాద్రీ పాషా ఈజిప్టు కొత్తమంత్రివర్గాన్ని ఏర్పాటుచేస్తాడని రూఢిగా తెలుస్తున్నది.

సాద్రీపాషా అన్నిపార్టీల ప్రాతినిధ్యగల మంత్రివర్గాన్ని ఏర్పాటుచేసే ఉద్దేశంతో వివిధపార్టీ నాయకులతో సంప్రతింపులు ప్రారంభించారు.

కలకత్తా పత్రికల నిర్ణయం

కలకత్తా, సెప్టెంబరు 30: మతకలహాలకు సంబంధించిన వార్తల విషయంలో బెంగాల్ ప్రభుత్వం ఉత్తరువుల యెడ అసమ్మతి తెలుపుటకు కొన్ని పత్రికలు రేపటినుండి ప్రచురణను మానివేస్తున్నవి. కొన్ని పత్రికలు 'మత కలహాలు' అనే శీర్షికనుమాత్రం ఉంచి ఆచోటఏమీ ప్రచురించలేదు.

సోమయ్యగారి కలకత్తా ప్రయాణం

నెల్లూరు, సెప్టెంబరు 30: తిరిగి ఆరోగ్యాన్ని పొందినందున సోమయ్యగారు కలకత్తా విచారణసంఘ కార్యక్రమంలో పాల్గొనడానికి ఈరాత్రి మెయిల్లో కలకత్తాకు బయలుదేరి వెళ్లారు.

శరత్ బోస్

కలకత్తా, అక్టోబరు 1: కేంద్రప్రభుత్వ సభ్యుడు శరత్ బోస్ ఢిల్లీనుండి ఇక్కడకు వచ్చారు. పదిరోజులు వీరు బెంగాలు, బీహారు రాష్ట్రములలో సంచారం చేస్తారు.

కారులపర్మిట్లు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 30: ఇంకా మీదట ఎవరైనా సరే ప్రభుత్వ అనుమతి పత్రంతో నిమిత్తంలేకనే కార్లుకొనుక్కోవచ్చును. ఇండియా రక్షణచట్టం క్రింద ఇంతవరకూ అమలులో ఉన్న మోటారు కంట్రోలు ఉత్తరువు ఈ రాత్రి 12 గంటలతో రద్దు అయిపోతుంది.

నూతన ఫ్రెంచి రాజ్యాంగ విధానం

నిరాకరింపవలెనని ఫ్రెంచి ప్రజలకు డిగాలు సలహా

ఎపెనల్, సెప్టెంబరు 30: గతరాత్రి జనరల్ ఛార్లెస్ డీగాలు నూతన ఫ్రెంచి రాజ్యాంగ విధానమును తీవ్రముగా నిరసించెను. బలీయరాజ్యములను రష్యా, అమెరికాలకు జరుగనున్న పోరాటములో ఫ్రాన్సు తన స్వాతంత్ర్యమును రక్షించుకొనుటకు ఈ రాజ్యాంగ విధానము అవకాశ మొసంగదను కారణమున 'ఆయన దానిని నిరసించి, ఈ కొత్త రాజ్యాంగ విధానమును ఫ్రెంచి ప్రజలు నిరాకరింపవలెనని ఉద్బోధించెను.

"ప్రపంచ పరిస్థితులు క్లిష్టముగాను, ఉపద్రవకరముగాను వున్నవి, అపరిమిత శక్తి సంపన్నమైన దేశ నాయకత్వమున ఏకమైన స్థానములు అపరిమితమైన స్థాన సంపత్తి జలముగల అమెరికా నెదుర్కొనుచున్నారు. ఐరోపాపశ్చిమ భాగము ప్రస్తుతము చాలా దుర్బలముగా నున్నది. ఇట్టి పరిస్థితులలో ప్రభుత్వము నిశ్చలముగా తన బాధ్యతను నిర్వహింపగలిగిన తప్పఫ్రాంసు తన స్వాతంత్ర్యమును తన భద్రతను, తన హక్కులను రక్షించుకొనుటకు అవకాశములేదు" అనిడీగాలు గారుచెప్పిరి.

ఇది తన స్వకీయాభిప్రాయము లని, ఏ పార్టీవారి అభిప్రాయములూ కావని ఆయన చెప్పదలచి యిట్లనెను:

రాజ్యాంగవిధానము తగినదికాదు. ఎందువల్లనగా, శాసనాధికారములను, కార్యనిర్వహణాధికారములను, న్యాయాధికారములను, అది ఒక శాసనసభవారిచేతులలో, అనగా నేషనల్ ఎసెంబ్లీ చేతులలో కేంద్రీకరించుచున్నది. ఇది మొదట అరాజకమునకు, తరువాత నిరంకుశత్వమునకు త్రోవజూపును. నియంత కావలెనన్న ఆశ తనకు వున్నదను ఆరోపణలను ఆయన నిరాకరించెను.

ఆదివారమునాడు ప్యారిస్‌లో ప్రజాప్రతినిధి పరిషత్తువారు ఈ రాజ్యాంగ విధానమును ఆమోదించియుండిరి. సభలో ముప్పాతికమంది, కమ్యూనిస్టులు, సోషలిస్టులు దానికి అనుకూలముగా వోటుచేసిరి. ప్రతికూలురు 106 మంది మాత్రమే యుండిరి. ఇంతమంది ఆమోదించిన రాజ్యాంగ విధానమును జనరల్ డీగాలు యెదుర్కొనుచున్నాడు. ఆ. ఆ ప్రెస్.

పరిశ్రమల, వాణిజ్య సభ్యులతో మిల్లుయజమానుల సంప్రతింపు

ముతకబట్టల ధరల తగ్గింపుకు అవసరమైనచర్యలతీసుకొననిర్ణయం

[ఆంధ్రపత్రిక విలేఖరి]

న్యూఢిల్లీ, అక్టోబరు 1: నేటితో అధికలాభాల, వస్తువుల దాపరికపు నిరోధక ఆర్డినెన్సు రద్దు అయిపోయిన దీ. యుద్ధకాలంలో ధరలను, ఉత్పత్తిని పంపకమును, కంట్రోలుచేసే అధికారాన్ని రాష్ట్ర ప్రభుత్వాలనుండి కేంద్ర ప్రభుత్వం తీసివేసు కొన్నది. ఆ అవసరస్థితి తీరిపోయింది. ఆర్డినెన్సులు రద్దయినవి. అంచేత ఆ అధికారం తిరిగి రాష్ట్ర ప్రభుత్వాలకు సంక్రమించింది.

అయితే ఆహార పదార్థాలు, దూది, ఉన్ని వస్త్రాలు కాగితం, పెట్రోలు, యంత్ర సామాగ్రి, బొగ్గు, ఇనుము, కాకి బంగారం, వీటికి సంబంధించి మాత్రం ఉత్పత్తి, సప్లయి, వ్యాపారం, పంపకం కంట్రోలు చేసే అధికారాన్ని కేంద్రప్రభుత్వము ఉంచివేసుకున్నది.

పత్తి వ్యాపారస్తులు, నూలు వ్యాపారస్థులు ఈవారం పారిశ్రామిక సభ్యుడు

(2-వ పేజీ చూడుడు)

కమ్యూనిస్టు సైనిక కేంద్రంపై చైనాజాతీయ సేనదాడి

నాన్‌కింగ్, సెప్టెంబరు 30: కమ్యూనిస్టుల ముఖ్య సైనిక కేంద్రం అయిన కలగాన్ పైదాడి సాగించవలసిందిగా చుంగ్‌కింగ్ ప్రభుత్వం తన సేనల నాదేశించినట్లు తెలుస్తున్నది. వార్త ధృవపడలేదు. కాని, కమ్యూనిస్టులు విపుల రక్షణ ఏర్పాట్లు చేస్తున్నారు. కలగాన్ కర్రు కైవసం కాకుండా కాపాడవలసిందని కమ్యూనిస్టు ప్రభుత్వం తన సేనల హెచ్చరించింది.

బర్మా బియ్యం

బొంబాయి, సెప్టెంబరు 30: బర్మాజాతీయప్రభుత్వ ఉపాధ్యక్షుడు ఆంగ్‌సన్ పండిట్ నెహ్రూకు వాగ్దానం చేసిన లక్షటన్నుల అక్టోబరు, నవంబరులలో క్షామపీడిత దేశానికి చేర్చవచ్చునని ఇక్కడ సాకా వర్గాలవారు అభిప్రాయపడుతూఉన్నారు.

ఇప్పుడు నిలవఉన్న ధాన్యంనుంచే ఆంగ్‌సన్ ఈధాన్యాన్ని ఇవ్వదలచినట్లు కూడా వీరు అంటున్నారు.

భారతవైమానిక రవాణా ప్రభుత్వనిర్వహణపద్ధతుల వివరిస్తూ ఆలీజహీర్ ప్రకటన

ఢిల్లీ, సెప్టెంబరు 30: ఇండియా ప్రభుత్వపు దహదారుల శాఖామంత్రియగు సయ్యదు ఆలీ జహీరుగారు నేడు యిలా చెప్పిరి:

భారతదేశ మధ్యంలోని విమానసర్వీసులను నడిపించుటకు లైసెన్సులు ప్రయివేటు విమానసర్వీసు కంపెనీలకు యివ్వబడును.

ఇండియానుంచి యితరదేశాలకు నడిపింపబడు విమానాల సర్వీసులకు కూడా పెద్ద కంపెనీలు ఏర్పాటు చేయబడును. కాని, యీ కంపెనీలయందు ప్రభుత్వము వారు విశేషంగా వాటాలుతీసికొని సొంత ప్రమేయమును కల్పించుకొనెదరు. విమాన సర్వీసుల విషయములో ప్రస్తుతము ఇండియాప్రభుత్వము అవలంబింపదలంచిన విధానమిది.

ఈ విమాన సర్వీసులను ప్రభుత్వము వారే నిర్వహించేయెడల ప్రయాణీకుల యెడల ప్రభుత్వోద్యోగులు మర్యాదగా ప్రవర్తింపరు. ప్రయివేటు కంపెనీలైనయెడల వారి ఉద్యోగులు మర్యాదగా ప్రవర్తిస్తారు. అదిన్నీగాక విమాన సర్వీసులను నడిపించుటకు తగినంత సమర్థముగా ఇండియా ప్రభుత్వము ఇంకా తగినసన్నాహాలు సౌకర్యములనుచేసికొనలేదు.

విమాన సర్వీసులకు లైసెన్సుల నిచ్చుటకు లైసెన్సింగు బోర్డు ఒకటి ఏర్పాటు చేయబడినది. ఈ లైసెన్సింగు బోర్డులో ఒక హైకోర్టు జడ్జీయున్నూ సంస్థానాల తరఫు ప్రతినిధియున్నూ కమిటీ అధ్యక్షుడున్నూ ఉంటారు. ఇండియా గవర్నమెంటువారు నవంబరు మాసంలో సివిలు విమాన రహదారి మహాసభ నొకదానిని సమావేశ పరచెదరు. ఆయా రాష్ట్రాలు సంస్థానాలు తమ ప్రతినిధులను పంపితో ద్వదవలెను.

సైకిళ్లకు, సైకానిక్కులను తర్జీయతుచేయుటకై అనేక ప్రాంతాలలో సైనిక శిక్షణాలయములు ఏర్పాటు చేయబడును.

పాలస్తీనా స్వతంత్ర రాజ్యంగా ఉండాలి

అరబ్బీదేశాల నిర్ణయము

లండను, అక్టోబరు 1: పాలస్తీనా రాజ్యము స్వతంత్ర రాజ్యమై ఏవిధముగా నుండవలెనో నిరూపిస్తూ ఇరుగు పొరుగు అరబ్బీ రాజ్యాల ప్రభుత్వములు కలిసి ఒక పథకమును తయారుచేసెను. ఆ పథకము యీ క్రిందిరీతిగా నున్నది:—

(1) పాలస్తీనాకు స్వతంత్ర ప్రభుత్వ విధానము ఏర్పడేవరకు తాత్కాలిక ప్రభుత్వ వర్గమొకటి ఏర్పడవలెను. అంతవరకు ఈ తాత్కాలిక ప్రభుత్వ వర్గములో 7 గురు అరబ్బీ మంత్రులు ముగ్గురు యూదీయ మంత్రులు ఉంటారు. ఈ ముగ్గురు యూదీయమంత్రులు పాలస్తీనాలోని స్థిరావాసులైయుండవలెను. ఈ ప్రభుత్వవర్గము పాలస్తీనాలోని బ్రిటిషు హైకమీషనరుతో సంప్రతిస్తూ వ్యవహరించవలెను.

(2) స్థిరమైన స్వతంత్ర ప్రభుత్వము ఏర్పడేవరకు హైకమీషనరు వీటిలో అధికారమును కలిగియుండవలెను.

(3) స్వతంత్ర ప్రభుత్వ విధానము పిరంగా ఏర్పడుటకు పూర్వం కొత్త వోటర్ల జాబితాలలో 18 సం॥ల వయస్సుకు మించిన పురుషుల కందరికి వోటింపు హక్కు ఉండవలెను. నూతన రాజ్యాంగ విధానమును నిర్ణయించుటకై రాజ్యాంగ పరిషత్తు వొకదానిని సమావేశ పరచవలెను. ఈ రాజ్యాంగ పరిషత్తులో 60 మంది సభ్యులుండవలెను. పాలస్తీనాలోని అన్ని పక్షముల ప్రతినిధులు ఉండవలెను. కొత్త రాజ్యాంగ విధానము నిర్ణయింపబడిన పిమ్మట తదనుగుణముగా ప్రజాప్రభు పాలస్తీనా పార్లమెంటుకు ఎన్నికలు జరుగవలెను.

(4) పాలస్తీనా పార్లమెంటు ఎన్నికలు పూర్తికాగానే మొట్టమొదటి పాలస్తీనా ప్రభుత్వాధ్యక్షుడు ఎన్నుకోబడవలెను. 1948 డిసెంబరు 31 తేదీకిలోగా యితడు అధికారమును స్వీకరింపవలెను.

కేంద్రప్రభుత్వంలో చేరడానికి ముస్లింలీగ్ నిర్ణయం?

ఢిల్లీ అభిజ్ఞవర్గాలలో ఆశాభావం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 30: ఇప్పటికి పదిహేను రోజులనుంచీ జరుగుతున్న ఢిల్లీ రాయబారాలలో ఆశాభావం ద్యోతకమవుతున్నట్లు విషయజ్ఞులైన లీగ్ వర్గాల ద్వారా తెలుస్తున్నదని ఇండియన్ యూనైటెడ్ ప్రెస్ ప్రత్యేక విలేఖరి వ్రాస్తున్నాడు.

ఇండియా ప్రభుత్వ రాజ్యాంగ సలహాదారు సర్ బి. ఎన్. రావుగారితో తన సంప్రతింపులవల్లా, సెప్టెంబరు 7-వ తేదీన నెహ్రూ రేడియో ఉపన్యాసంవల్లా, లీగ్ అధ్యక్షుడికి చాలా ఆక్షేపాలు, అనుమానాలు తొలగిపోయినట్లు తెలుస్తున్నది. రాష్ట్ర వర్గీకరణ విషయంలోనూ, రాజ్యాంగ పరిషత్తు సెక్షన్ల సమావేశం విషయంలోనూ జిన్నాగారి అనుమానాలు తీరినట్లే కనిపిస్తున్నది.

ఈ కారణంగా లీగ్ అధ్యక్షుడు అసత్యత్రయ రాజ్యాంగ ప్రతిపాదనపై అంతర్లీనంచవచ్చు.

ఈ ప్రతిబంధం తొలగిపోయినందువల్లనే వైస్రాయి జిన్నాలకు, నెహ్రూకు వైస్రాయిలకు మధ్య లీగ్ కేంద్రప్రభుత్వంలో చేరేవిషయమై రాయబారాలు ప్రారంభమైనవనికూడా తెలుస్తున్నది.

కేంద్రప్రభుత్వంలో చేరడానికికూడా లీగ్ అధ్యక్షుడు జిన్నా ఇంచుమించు ఒప్పుకున్నట్లేనని లీగ్, కాంగ్రెస్ ఘరానా వర్గాలద్వారా వినవస్తున్నది. జిన్నా ఈ కింది షరతులకు ఒప్పుకున్నాడన్న మాట: (1) కేంద్రప్రభుత్వంలోని మొత్తం 14 స్థానాలలో 6 గురు ముస్లింలీగ్ సభ్యు

(2-వ పేజీ చూడుడు)

విదేశసంబంధాలలో భారత దేశ స్వతంత్ర విధానం

ఏరాజ్యకూటంలోనూ చేరదని కృష్ణమీనన్ గారిప్రకటన

లండన్, సెప్టెంబరు 30: "ఒకదేశంతో స్నేహంగా వున్నంతమాత్రాన మరొక దేశంతో స్నేహంగా వుండడానికి వీల్లేదనే భావాన్ని మేము ఖండిస్తున్నాము," అని పండిట్ నెహ్రూ ప్రత్యేక రాయబారి వి. కె. కృష్ణమీనన్‌గారు తమపారిస్ ప్రయాణాన్నిగురించీ, ఇక్కడ రష్యా విదేశాంగమంత్రి మోలటాఫ్‌తో తాము జరిపిన సంభాషణలనుగురించీ ప్రపంచ పత్రికా విలేఖరులతో ముచ్చటిస్తూ తెలియజేశారు.

మీనన్‌గారు ఇండియా లీగ్ ప్రధాన కార్యదర్శి లీగ్ కార్యాలయాన్నిస్ట్రాండ్ భవనానికి మారుస్తున్న సందర్భంలో పత్రికా విలేఖరులతో ఈగోష్ఠి జరిగింది. కృష్ణమీనన్‌గారు ఇలా తెలియజేశారు. "మోలటావ్‌ను చూడడానికే నేను పారిస్ వెళ్లాను. భారతదేశ ఆహార సమస్యా పరిష్కారానికి రష్యా ఏదైనా సహాయపడగలదా అని ప్రశ్నిస్తూ ఇండియా ప్రభుత్వము మోలటాఫ్‌కు కేబుల్‌వార్త పంపింది. భారతదేశ కొత్త కేంద్రప్రభుత్వం సాధ్యమైనంత త్వరలో వివిధ దేశాలతోనూ సంబంధాలను ఏర్పాటుచేసుకోదలచినట్లు పండిట్ నెహ్రూ అధికార స్వీకార సందర్భంలోనూ, ఆ తర్వాతనూ కూడా ప్రకటించివున్నాడు. మోలటావ్‌తో ఈ విషయం మాట్లాడడానికి కూడా వెళ్లాను. రష్యా విదేశాంగమంత్రితో సంప్రతించవలసిందని నన్నుకోరారు.

ఆహారవిషయమై సోవియెట్ ప్రభుత్వంతో మోలటాఫ్ సంప్రదించిన తర్వాత ఇదమిద్ధమని సమాధానం ఇస్తాడు: ఆ సమాధానం ఎలావస్తే అలా ఇండియా ప్రభుత్వానికి అందజేస్తాను. మోలటాఫ్ రష్యాప్రభుత్వంలో విదేశశాఖమంత్రిగాని, ఆహారశాఖమంత్రి కాడు. అందువల్ల ఆహారధాన్యాల సప్లయి చేయవలసిందని అడగడానికి నేను పారిస్ వెళ్లవలసినపనిలేదు. భారతదేశానికి సహాయపడవలెనే రష్యా ఆదుర్దా చెందుతున్నట్లు మోలటావ్ సంభాషణవల్ల నేను తెలుసుకున్నాను. అనావృష్టివల్ల తమ దేశంలోనూ ఆహార సప్లయిలు తగ్గిపోయినవనీ, రేషనింగ్ ఆయులలో వుండక తప్పదనీ మోలటావ్ అన్నాడు. 1947 వరకూ రష్యా భారతదేశానికి సహాయపడలేదే మోననితోస్తున్నది. హైతే ఈ పరిస్థితులన్నీ ఇలావున్నప్పటికీ భారతదేశానికి రష్యా సహాయపడాలనే చాలా ఆదుర్దాచెందుకున్నదని మోలటావ్ తెలియజేశాడు.

రష్యా చేయగల సహాయం దాని సప్లయిలపై ఆధారపడివుంటుందనీ, పరిస్థితిని జాగ్రత్తగా పరిశీలించిన మీదటగాని భార

(2-వ పేజీ చూడుడు.)

నాజీనాయకులపై నేర నిర్ధారణ

న్యూరెంబర్గు విచారణలో తీర్పు

న్యూరెంబర్గ్, అక్టోబరు 1: న్యూరెంబర్గ్ విచారణలో నాజీనాయకులపై నేర నిరూపణ పూర్తి అయింది. గోరింగ్, కైటెల్ రిబ్బన్‌ట్రాఫ్ రోజెన్‌బర్గ్‌లపై మొత్తం నాల్గునేరాలు, హెస్‌పై మొదటి ఒకటి రెండు నేరాలు, కాప్టెక్ బ్రూనర్‌పై మూడు, నాల్గునేరాలు, ఫ్రాంక్‌పై మూడు నాల్గు నేరాలు నిర్ధారణ అయినట్లు కోర్టు తీర్పు చెప్పింది. ఆస్ట్రియా, చెకోస్లోవాకియ, పోలెండులపై నాజీదురాక్రమణలో హెస్ పాల్గొన్నాడని నిర్ణయించారు.

పాపెన్ విడుదల

ఫాన్ పాపెన్ కూడా నిర్దోషిగా కోర్టు విడుదలచేసింది.

సెస్ ఇంక్వార్టుపై రెండు, మూడు, నాల్గు నేరాలు నిర్ధారణైనవి.

డా॥ షాక్ట్ విడుదల

డాక్టర్ షాక్ట్ నిర్దోషి అని విడుదల చేశారు.

స్ట్రైచెర్‌పై నాల్గవ నేరం రుజువైంది. బాసెర్జ్‌పై రెండు, మూడు నేరాలు నిర్ధారణైనవి.

ఫాన్ న్యూరత్‌పై అన్ని నేరాలూ రుజువైనవి.

వైదేశికవిధానాన్ని అనుసరించే మధ్యధరాసముద్రంలో అమెరికన్ నౌకలున్నవనిఫారెస్టాల్

వాషింగటను, సెప్టెంబరు 30: అమెరికా ప్రభుత్వ నౌకాశాఖ కార్యదర్శియగు జేమ్స్ వి. ఫారెస్టాల్‌గారు నేడు యిలా తెలియజేశారు:

అమెరికను యుద్ధనావలు యిప్పుడు మధ్యధరా సముద్రములో ఉన్నవి. అమెరికావారి విదేశాంగ వ్యవహార విధానమును అమలుపరచుటకు యీ యుద్ధనావలు అవట చేరియున్నవి.

డార్డెనెల్సు వ్యవహార విషయములో టర్కీపక్షము వహించి టర్కీకి సహాయం చేయుటకై యీ అమెరికను యుద్ధనావలు అచట చేరియున్నవి.

రష్యా సహాయమునుపొందిన ఇరుగు పొరుగు రాజ్యలవారి ప్రోద్బలమువల్ల గ్రీసులో కలుగుచున్న సంక్షోభముల మూలంగా గ్రీసుప్రభుత్వానికి ఒత్తిడి గలుగుచున్నదిగనుక గ్రీసుప్రభుత్వానికి సహాయం చేయుటకు అమెరికను యుద్ధనావలు అక్కడ చేరియున్నవి.

ఇటలీకోస్తానిమీదనున్న ట్రిస్టీ రేవు విషయమై యుగోస్లావియా తగాదాచేయుచున్నది. గనుక, యుగోస్లావియాతో ఆ విషయమై వ్యవహారము పరిష్కారము చేయుటకై అమెరికను యుద్ధనావలు అచటనున్నవి.

అయితే పాఖండములోని అనేకప్రాంతములు ఇప్పుడు అమెరికను ఆక్రమణలోనున్నవి. అవటి అమెరికనుసేనలను చేయాతగా మధ్యధరాసముద్రంలోను, అట్లాంటిక్కు మహాసముద్ర తూర్పుతీరములందున్నూ చేర్చబడియున్నవి. కొన్ని విమాన నౌకా నావలుకూడా అక్కడ ఉంచబడును.

మద్రాసుకు బ్రెజిల్ బియ్యం

మదరాసు, అక్టోబరు 1: బ్రెజిలు బియ్యం 6200 టన్నులతో ఒక స్టీమరు మదరాసునకు బయలుదేరిందని వార్త వచ్చెను. ఇందు ఎక్కువ భాగం కొచినకి, కొద్దిగ మదరాసుకి పంచబడును.

మదరాసు అసెంబ్లీ

మదరాసు అసెంబ్లీ సమావేశము తిరిగి డిశంబరు 2 వ తేదీన జరుగును.

పింఛను ఉద్యోగుల బర్తరఫ్

మదరాసు ప్రభుత్వమునందు పింఛను కొన్న తరువాత తిరిగి నియమింపబడిన ఉద్యోగులందరిని ఒకసారి నోటీసుయిచ్చి పంపివేయుటకు ప్రభుత్వంవారు నిశ్చయించిరి. డిస్ట్రిక్టుల నుండి సుమారు 25 మంది అట్టివారు గలరని తెలియుచున్నది.

గంటుల పంచాంగం

వ్యయ సం॥ ఆశ్వయుజ శు॥ సప్తమి 1946 సం॥ అక్టో 2 బుధవారం

బు॥ సప్తమి తా 2-8 మ్యే ఉ 5 55 వర్జ్యం ప 2-57 ల 4-46 కు.

శు॥ అష్టమి అక్టో 3 గురువారం

శు॥ అష్టమి తె 4 28 మూ ప 9-1 వర్జ్యం ఉ 7-13 ల 9-1 కు.

ఆంధ్రపత్రిక

వ్యయ సం॥ ఆశ్వయుజ శు॥ సప్తమి

బుధవారము

గాంధిజయంతి

నేడు భారతదేశము, గాంధిజీ 78 వ జన్మదినోత్సవమును చేయుచున్నది. శ్రీరామ, శ్రీ కృష్ణ జయంతులవలెనే గాంధి జయంతి జాతీయజీవితమునకు స్థిరమైనది.

హిందూ పంచాంగము ననుసరించి గతవారమున ఢిల్లీలో జరుపబడిన గాంధీజయంతి సభలో జాతీయపతాకమును ప్రతిష్ఠించుచూ డా॥ రాజేంద్రప్రసాద్‌గారిట్లనిరి. "మనందరికీ గౌరవప్రదమగు ఈ త్రివర్ణపతాకమును గాంధిజీ దేశమునకు ప్రసాదించియున్నాడు. స్వాతంత్ర్యసామ్రాజ్యమునకు చేర్చినాడు. భారతదేశము ఆయన కపరిమితముగా ఋణపడియున్నది." నేడు ఆయన జన్మదినోత్సవ సందర్భమున ప్రతి వ్యక్తియు శ్రీ రాజేంద్రప్రసాద్‌గారు వర్ణించినట్లుగనే భావించెదరు. మే 16న అమాత్యత్రయము తమ ప్రతిపాదనలను ప్రకటించినపుడు, సర్ తేజ్ బహదూర్ సప్రూగారు గాంధిజీకి పంపిన తంతిలో ఈ విధముగ తెలిపియుండిరి. "తన కృషిఫలితమును తానుజీవించి యుండగానే చూచు అపూర్వ అదృష్టము మీకు కలిగినది." నాడు సర్ సప్రూ అభినందన అతిశయోక్తిగ కనుపడిన వారికి కూడ, నేడు, వాస్తవికముగ నున్నది. కేంద్రమున కాంగ్రెసు అధ్వర్యకున జాతీయ ప్రభుత్వ మేర్పడినది. రెండువందల సంవత్సరములుగానున్న విదేశ నిరంకుశ ప్రభుత్వస్థానమును జాతీయనాయకులాక్రమించిరి. నూతన భారత ప్రభుత్వము, భారత దేశమునకు అంతర్జాతీయముగా, ప్రతిష్ఠను, వ్యక్తిత్వమును కలిగించుచున్నది. ప్రపంచములో నూత్న స్థానము నాక్రమించుకొనుచున్నది. ఈ పరివర్తనకు గాంధిజీ నాయకత్వమే కారణము. చరిత్రాత్మకమగు అమాత్యరాయబారములపుడు ఒక సందర్భమున "గాంధిగారిని తృప్తిపరచి ఆయనతో సమాధానపడుట తప్ప నేనింకోటి ఆలోచించుటలేదు." అని ఇండియామంత్రి లారెన్సు ప్రభువు అన్నట్లు ప్రతీతి. అట్లనుటలో ఆయన నిజస్థితిని గ్రహించెనని చెప్పవచ్చును. అంతకు నాలుగేండ్లకు పూర్వము, తన సహచరుడు సర్ స్టాఫర్డు క్రిప్సు సూచించిన ప్రతిపాదనలను, గాంధిజీ "యందు ఆశీఘ్రు చేసిన చెక్కు" అని వర్ణించుటచేతనే, భారతదేశము వాటి గంగీరించలేదని అందరు ఎరిగినదే. ప్రభుప్రపంచ సంగ్రామానంతరము నుండి, బినుల్లోద్రభువు వరకు ఉన్న రాజప్రతినిధులు అందరి పరిపాలనయు భగ్నమగుటకు గాంధిజీతో వారు సమాధానపడక పోవుటే కారణమైనది. చివరకు భారత బ్రిటను సంబంధములను స్నేహమార్గమును పట్టించు గౌరవము, వేవెలుప్రభువునకు దక్కినది. బ్రిటిషు కార్మికప్రభుత్వము కూడ ఇందుకు తోడ్పడినది.

ఎప్పటికప్పుడు అనేకులు గాంధిజీ ప్రభుగుగిసినదని భ్రమచెందుచూ వచ్చిరి. అట్టి అభిప్రాయములను వెలిబుచ్చుటకు వెనుదీయ లేదు. అనేక విషయములందు తాను గాంధిజీతో ఏకీభవించనని, కాంగ్రెసులో "మితవాదులను" వారితోకన్న అతివాదు లనువారితో ఎక్కువ సన్నిహితమును బహిరంగముగా ప్రదర్శించు పండిత నెహ్రూ అధ్వర్యము న తాత్కాలిక ప్రభుత్వ మేర్పడుటతోనే, గాంధిజీ వెనుకపడిపోవునని తలంచినవారు లేకపోలేదు. కాని, అట్టిది జరుగకపోగా ఆయన సలహా సౌరధ్యముల ఆవశ్యకత ఎక్కువైనవి. వారము, వారము, కేంద్రప్రభుత్వసభ్యులందరు, భంగీ కాలనికిపోయి, తాము ప్రభుత్వములో చేయుచున్న కార్యముల నివేదికను ఆయనకు సమర్పించుచున్నారు. ఢిల్లీనుండి ఆతనిని పోనిచ్చుటలేదు. 1942 సం॥లో చరిత్రప్రసిద్ధమైన ఆగస్టు తీర్మానమును చేయుటకు ముందు, క్రిప్సు రాయబారము భగ్నమైనపిమ్మట, అమెరికను, పత్రికారచయిత లూయీఫిషర్ గాంధీజీతో ఒక వారము గడపియుండెను. "నేను మళ్లా ఈసారి భారతదేశమునకు వచ్చేసరికి మీరు ఢిల్లీలో రాజప్రతినిధిభవనంలో ఉంటారని ఆశిస్తున్నాను."అనిఅతడు మాటల సందర్భమున గాంధిజితో అనెను. గాంధిజీనవ్వి "బహుశః"అని జవాబిచ్చెను. రాజప్రతినిధి గృహములో లేకపోయినను, ఢిల్లీలో నుండుట గాంధిజీకి తప్పనిసరిఅయినది. వాల్మీకిఆశ్రమము రాజప్రతినిధి భవనమంత ప్రాముఖ్యతకు వచ్చినది.

గాంధీజయంతి జరుపవలసిన తీరును వివరించుతూ, పండిత నెహ్రూ భారతప్రజకు సందేశమిచ్చెను. స్వాతంత్ర్యసంపాదనకు ఆత్మార్పణచేయ శపథము చేసికొనవలెనని హెచ్చరించెను "గాంధిజీకి అత్యంతప్రియమైన నిర్మాణకార్యక్రమమును సాగించవలెను."అని ఆజ్ఞాపించెను. కడుళ్లతో అమెరికాను ఓడించెదను అని గాంధిజీ ఒక అమెరికను సైనికోద్యోగికి చెప్పుటవల్ల ఖాదీ మహిమయందు ఆయనకు గల అకుంఠిత విశ్వాసము వ్యక్తమగుచున్నది. మద్రాసు ప్రభుత్వము తలపెట్టిన ఖాదీస్కీము గాంధిజన్మదినోత్సవమునాడు ప్రారంభమగుట శుభప్రదము. అనతికాలములోనే రాష్ట్రమంతట ఖాదీ ఉత్పత్తి పరివ్యాప్తమవునని ఆశింపవచ్చును. జాన్‌గంథరు చెప్పినట్లు గాంధి భారతభవిష్యత్తును నూలుపోగుద్వారా పేనుచున్నాడు.

అయితే ఇంత బ్రహ్మాండమైన తన జీవితమును గురించి గాంధిజీ ఏమని తలచుచున్నాడు. తన ఆత్మకథ ఆసాంతమున తెలిపినట్లు "నేను నిరంజనుడనై అణువువై పోవలెను" అను భావమే ఆయనకు కలదు.

అదే అతని సత్యాగ్రహతత్వమునకు మూలము. నిస్సంగత్వమునకు నిదర్శనము. వ్యక్తిసాధనకు, సంఘశ్రేయమునకు, ఈ రెండు సూత్రములను అనుసరించుట తప్ప గత్యంతరములేదు. అహింసాబద్ధమైన భారత స్వాతంత్ర్యపోరాటము ఆ సత్యమును నిరూపించనని యెడ ఆటంబాంబు దానిని నిరూపించగలదు. గాంధి తత్వమే ఆటంబాంబుకు నివారణోపాయము. ప్రపంచ ప్రజనందరినీ దీనిని గ్రహింపచేయు శక్తిని, ఆయుస్సును పరమాత్ముడు గాంధీజీకి ప్రసాదించుగాక!

లీగ్ నిర్ణయం

(1 పేజీ తరువాయి)

లను నియమించడానికి ఒప్పుకోవడం (2) లీగుకు చెందని ఒక ముస్లింసభ్యుని నియామానికి అంగీకరించడం.

జిన్నా వీటికి ఒప్పుకున్నట్లు తెలియజేయుగానే, కాంగ్రెస్ ఒకసమస్యను ఎదుర్కొనవలసి వస్తుంది.

ప్రస్తుతం కేంద్రప్రభుత్వంలో వున్న సవర్ణ హిందూ ప్రతినిధులలో ఎవరిని తీసివేయడం అన్నదే ఈసమస్య.

భోపాల్ నవాబు దౌత్యం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 30: ఇనాళ సాయంకాలం నరేంద్రమండలి అధ్యక్షుడు భోపాల్ నవాబుగారు లీగ్ అధ్యక్షులు జిన్నాగారిని కలుసుకున్నారు. అంతకు మునుపు నిన్నను భోపాలు నవాబుగారు గాంధిజీని కలుసుకున్నారు.

భోపాల్ నవాబుగారు రాజ్యాంగ పరిషత్తు సందర్భంలో వివిధ నాయకుల కలుసుకున్నారనీ, ఈ సంప్రతింపులకూ, జిన్నా-వైస్రాయి సంప్రతింపులకూ సంబంధం ఉందనీ కొందరంటున్నారు.

వెనక అమాత్యత్రయ రాయబారాల ఆఖరుదశలో కూడా వీరివిధంగానే సంప్రతింపులు జరిపారు. కాని ఆనాడూ వీరి దౌత్యం ఫలప్రదం కాలేదు.

అలహాబాద్ వెళ్లి తిరిగివచ్చిన పండిట్ నెహ్రూ ఈ రాత్రి గాంధిజీని కలుసుకొని చాలాసేపు మాట్లాడినారు.

ప్రభుత్వాలోచన

(1 పేజీ తరువాయి)

రాజగోపాలాచారిగారినీ, వాణిజ్య సభ్యుడు సి. హెచ్. భాభానూ కలుసుకొని తమతమ వ్యాపారానికి సంబంధించిన విషయములను చర్చించినారు. వీరి అపేక్షలు పరస్పర విరుద్ధములు. ప్రత్తి వ్యాపారస్థులు ఈ వ్యాపారంలో సంపూర్ణస్వేచ్ఛ ఉండాలని కోరారు. ఇందువల్ల ప్రత్తి ధరలు విపరీతముగా పెరిగిపోతవి. మిల్లు యజమానుల ప్రత్తి ధరలను కంట్రోలు చేయాలని కోరారు. ఇప్పటున్న ధరలను మార్చరాదన్నారు. ఎగుమతి వ్యాపారాన్ని యథేచ్ఛగా సాగనివ్వాలని ప్రత్తి వ్యాపారులు అంటున్నారు. భారతదేశానికి తగినంత దూదే ఇప్పుడు ఉన్నదనీ కనుక ఎగుమతులు నిషేధించాలనీ మిల్లు యజమానులు వాదిస్తున్నారు. మతక, మధ్యరకం నూలు బట్టల ధరల పెంచాలనీ, సన్నబట్టల ధరలు తగ్గించాలనీ వీరు ప్రభుత్వ సభ్యులను కోరారు.

రాజగోపాలాచారిగారు, భాభాగారు కూడా ధరల పెంచడానికి సమ్మతించలేదు. మతకబట్టల ధరలను పెంచడానికి వీలుగావని వీరు ఖచ్చితంగా మిల్లు యజమానులకు చెప్పివేశారు. ఇక సన్నబట్టల ధరల తగ్గింపువల్ల లాభించేవారు చాలా కొద్దిమంది. గనుక ఆ విషయంలో ప్రభుత్వ సభ్యులు అంత ఉత్సాహం చూపలేదు.

మతకనుడ్డధరను ఏవిధంగా తగ్గించడమా అనే విషయం గురించే వీరిద్దరూ యోచిస్తున్నారు. అవసరమైతే ప్రత్తి, నూలు వ్యాపారాన్ని ప్రభుత్వమే నిర్వహించాలని కూడా, వీరు అభిప్రాయపడుతున్నారు. బర్మా, చైనా, మధ్య ప్రాచ్యం, ఆగ్నేయాసియాలలో నూలు బట్టలు చాలా గిరాకీగా ఉన్నాయి. కనుక బట్టల ఎగుమతి వ్యాపారాన్ని ప్రభుత్వమే నిర్వహిస్తే విపరీతంగా లాభాలు వస్తాయి. ఆ విధంగా వచ్చిన డబ్బును మతకబట్ట ధరను తగ్గించడానికి వినియోగింపవచ్చునని ప్రభుత్వ సభ్యులు భావిస్తున్నారు.

ఇక దూది ధరల విషయంలో కూడా రాజగోపాలాచారి భాభాగార్లు పట్టుదలగా ఉన్నారు. ప్రపంచ ధరలు, భారతదేశం ధరలకంటే చాలా యెక్కువగా ఉన్నాయి. భారత ప్రత్తిపంటదారులకు తగు లాభాన్ని ఉపయోగించుకోవాలని వీరు అంటున్నారు. కాని అధికారాపోరోల్పత్తి కార్యక్రమం ఫలితంగా ప్రత్తిపంట విస్తీర్ణం తగ్గిపోయింది. కనుక ప్రపంచ హెచ్చుధరల ఫలితాన్ని భారతదేశం పొందలేకుండా పోతూ ఉంది.

వీటన్నింటివల్లా ప్రత్తి వ్యాపారం నివయంలో కంట్రోల్సును రద్దుచేయడం సాధ్యం కాదనిపిస్తున్నది. కేంద్ర ప్రభుత్వంవారి ఈ విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వాలూ హర్షించినట్లు తెలుస్తున్నది.

గాంధీజీ జయంత్యుత్సవాలు

లండన్లో స్వరాజ్య భవనం వారి అధ్వర్యాన

లండన్, సెప్టెంబరు 30: అక్టోబరు 2 వ తేదీ గాంధీమహాత్ముని పుట్టినరోజు. నేడు స్వరాజ్య భవనంవారు బ్రిటన్లో ఉన్న కాంగ్రెసు ప్రాథమిక సభ్యులందరిని సమావేశపరచి, గాంధీజీ జయంత్యుత్సవములను ప్రారంభించారు. ఉత్సవములు వారంరోజులపాటు జరుగనున్నవి. నేటి సమావేశం జయప్రదంగా జరిగింది. అసాధ్యౌదార్యము భారతీయ నాయకులతో రాయబారాలు జరుపుతుండగా, భారతదేశంనుల్లి ఇటీవలనే తిరిగి వచ్చిన సుప్రసిద్ధ ప్రచారకుడు బ్రైల్స్‌ఫర్డు సభలో ప్రధానోపన్యాసకుడు. భారతదేశ సంపూర్ణ స్వాతంత్ర్య సాధనకు కాంగ్రెసు లీగుల పరస్పర సహకారము దొరాదమిన్వగలదనిన్నీ, కాని లీగు సహకరించనిందుకరించినట్లయితే, కాంగ్రెసే బాధ్యతనంతను ఒంటిగా నిర్వహించవలెననీ, బ్రైల్స్‌ఫర్డు ఉపన్యసించాడు. గాంధీజీ దీర్ఘాయువుకై ప్రార్థిస్తూ, సభవారొక తీర్మానం చేశారు.

"హింసారక్తపాతముల కొడిగట్టవలసిన అవసరం ఏమీ లేకుండా భారతీయ ప్రజలకు పోయిన స్వాతంత్ర్య హక్కు తిరిగి లభించడం, గాంధీజీ యొక్క మార్గదర్శకత్వంవల్లనే సాధ్యమైందని" సభవారా తీర్మానంలో ప్రకటించారు.

"భారతదేశ రాజ్యాంగ సమస్యలనురించి తమకు తెలిసినంతవరకు ఒక నివేదిక తయారుచేయ గలందులకై" సభవారొక సంఘమును స్థాపించ నిశ్చయించారు. ఈ నివేదిక ఏ. ఐ. సి. సి. కి, రాజ్యాంగ పరిషత్తు సభ్యులకు దాఖలుచేయబడుతుంది.

మద్రాసు

మద్రాసు, అక్టోబరు 1: "మద్రాసు జిల్లా ఆంధ్ర కాంగ్రెస్, యిన్ డియన్ స్టూడెంట్స్ కాంగ్రెసు యాజమాన్యమున మహాత్మాగాంధి జన్మదినోత్సవ సందర్భమున రేపు సాయంత్రం 5 గంటలకు గోపాలపురంలో బహిరంగసభ జరుగును. సర్. యస్. రాధాక్రిష్ణన్‌గారు అధ్యక్షత వహింతురు. మామిడిపూడి, వెంకటరంగయ్యగార్లు, సుబ్బారావుగారు, యమ్. కె. వి. రెడ్డిగారు, మధురంగ మొదలియార్‌గారు, బ్రూవ్డి లింగరాజుగారు, వగయిరాలు ఉపన్యసింతురు. అనిమద్రాసుజిల్లా ఆంధ్ర కాంగ్రెసు కార్యదర్శి వడ్లమన్నాటి దామోదరరావుగారు వ్రాయుచున్నారు.

మదరాసుజిల్లా ఆంధ్ర కాంగ్రెసు సంఘ యాజమాన్యమున ఆదివారము నాడు చాకలిపేటలో గాంధి జయంతి ఉత్సవము జరుగబడెను. ప్రొద్దున 8 గంటలకు వివేకానంద మందిరములో జాతీయ పతాకోత్సవము యమ్. కె. వి. రెడ్డిగారు జరిపిరి. కాంగ్రెసు జండాయొక్క చరిత్ర ఆవశ్యకతను గురించి యమ్. కె. వి. రెడ్డి, జయరాం, వ. దామోదరరావుగార్లు ఉపన్యసించిరి. 9 గంటలకు పూలతో అలంకరింపబడిన బండిలో గాంధిజీ, సుభాషు చంద్రబోసుయొక్క ఫోటోలు పెట్టి 12 గంటల వరకు ఊరేగింపు జరుపబడెను.

రాజేన్ బాబు హామీ

రాంచీ, సెప్టెంబరు 29: "నేను ప్రభుత్వ సభ్యుణ్ణిగా ఉన్నంతవరకూ ఆహారధాన్యాలధరలను ఏమాత్రమూ పెరగనివ్వను, ముందు ముందు ధరలు హెచ్చగలవనే ఆశతో ఆహారధాన్యాలను నిలవచేస్తున్న వారందరికీ తీవ్రమైన ఆశాభంగం కలగకతప్పదు." అని ఆహారశాఖాసభ్యుడు డా॥ రాజేంద్రప్రసాదు నేటిసాయంత్రం ఇక్కడ జరిగిన బహిరంగ సమావేశంలో ఉపన్యసిస్తూ చెప్పాడు.

ఆహారసమస్యను పరిష్కరించడానికి ప్రజలు తోడ్పడాలని విజ్ఞప్తిచేశాడు. ఆహారధాన్యాలను ఇతోధికంగా పండించాలి; ప్రభుత్వయొక్క ఆహార నేకరణ విధానము జయప్రదం అయ్యేట్లు చూడాలి; దొంగమార్కెట్టును నిర్మూలించాలి; ఉన్న ఆహారధాన్యాలను అందరికీ సమానంగా సర్వంగా పంచిపెట్టాలి. ఈ పనులను ముఖ్యాంశములను గురించి రాజేంద్రప్రసాదు నొక్కి చెప్పాడు.

ధాన్యం నిలవఉన్న వారందరూ తమ నిలవలను ప్రభుత్వానికి అప్పగించవలెననీ, ఇలా చేసినట్లయితేనే సోదర జీవులకు తమ బిడ్డకర్తవ్యమును ఆచరించినవారౌతారనీ, ప్రచారకులు ప్రజానాయకులూ జనానికి నచ్చజెప్పబడ్డారు యు. పి. లో ధాన్య సేకరణ విధానం జయప్రదమైనదని డా॥ ప్రసాదుగారు అన్నారు. బీహారులో ఇటువంటి హితప్రచారం జరగకపోవడం శోచనీయమని అన్నారు. కొన్ని కొన్ని చోట్ల నిలవలు అప్పగించవద్దని ప్రభుత్వ ప్రతికూలప్రచారం జరిగిందనీ, ఈ దుష్ప్రచారం ఫలితంగా ప్రభుత్వము రాష్ట్ర ప్రభుత్వాలూ హర్షించినట్లు తెలుస్తున్నది.

అట్లీకి గాంధిజీ లేఖ

సుధీర్ ఘోష్ దౌత్యోద్దేశం

లండను, సెప్టెంబరు 30: బ్రిటిషు ప్రధానామాత్యుడు క్లెమెంటు అట్లీకి గాంధీ మహాత్ముడు వ్రాసిన ఉత్తరాన్ని లేబరు పార్టీవారి డెయిలీహెరాల్డు పత్రిక ప్రకటించింది. బ్రిటిషు మంత్రిత్రయసుపరిచితుడైన గాంధీజీకిన్నీ మధ్యవర్తిగా పనిచేసిన సుధీర్ ఘోషును ప్రధాన మాత్యుడికి ఎరుకచేస్తూ గాంధీజీ ఆ ఉత్తరము వ్రాసినాడు. ఉత్తరము ముచ్చటగానూ స్వచ్ఛందముగానూ ఉందని ఆ పత్రిక వ్రాసింది. ఆ ఉత్తరము పాఠము.

ప్రియమయిన ప్రధాన మంత్రికి కీర్తి కాయుడు రాంసే మెక్డోనాల్డు ఒక భారతీయుణ్ణి మీకు ఎరుకచేసినాడు. అది బాధకము ఉందో లేదో నాకు సందేహము.

ఈ ఉత్తరము వ్రాస్తున్నది ఆరోజున ఎరుకపరచినవాడు. ఆ పరిచయాన్ని పురస్కరించుకొని సాహసము చేసి నా మిత్రుడు యువకుడు సుధీరును మీకు ఎరుక చేస్తున్నాను. నమ్మకము అయినవాడు. భారతదేశానికి బ్రిటిషుదేశానికి సఖ్యము తుదర్పగల సమర్థుడు. ఉభయదేశాల మీద అపరిమితమయిన అభిమానము కలవాడు. ఆయన శక్తి వంచనము లేకుండా అతినిపుణముగా ఆయా విషయాలను వివరించగలడు. అందులో సంస్థలనుగురించి వివరించడమూ కన్నా వ్యక్తులనుగురించి వివరించడము చాలా కష్టమయినపని. ఆయన ప్రయత్నాన్ని భగవంతుడు ఆనుగ్రహిస్తాడనీ, ఆయనది అమోఘవాక్కు చేస్తాడనీ విశ్వసిస్తున్నాను.

మీ బరువు భారము సులభము కావలెనని ఆశిస్తున్నాను."

కొన్ని నూసాలు సుధీరు ఇక్కడ పనిచేసినతరువాత ఇప్పుడు భారతదేశము తిరిగి వెళ్లిపోతున్నాడు. మంత్రిత్రయమువారు బ్రిటిషుదేశము రమ్మన్నందువల్లనే ఆయన ఇంగ్లాండు వెళ్లినాడు.

గుంటూరుజిల్లా కాంగ్రెసు ఎలెక్షన్లు

ఎలెక్షను ఆఫీసర్ల నియామకం

తెనాలి, అక్టోబరు 1: గుంటూరుజిల్లా కాంగ్రెసు ఎలెక్షను ఆఫీసరను నల్లూరి రాజయ్యగారు ఇలా తంతివార్తనుపంపిరి:

డివిజనలు ఎలెక్షను ఆఫీసర్లుగా యీ క్రిందివారు నియమింపబడిరి.

ఒంగోలు రెవెన్యూ డివిజనుకు కొల్లగిరిపీరయ్యగారున్నూ, గుంటూరుకు సంబత్కుమార ఆచారిగారున్నూ నర్సారావుపేటకు పోతరాజు విశ్వనాథ శర్మగారున్నూ నియమింపబడిరి.

కాంగ్రెసు ఎలెక్షను ఆఫీసులు ఒంగోలు డివిజను నిమిత్తమై చీరాలలోను, గుంటూరు డివిజనుకు గుంటూరులోను, నర్సారావుపేట డివిజనుకు నర్సారావుపేటలోను ఎలెక్షను ఆఫీసులు ఏర్పాటుచేయబడెను.

ప్రస్తుతం గుంటూరుజిల్లా కాంగ్రెసు ఆఫీసు తెనాలిలో మారిస్ పేట యందున్నది.

ఢిల్లీనుంచి ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు ప్రెసిడెంటుచేసిన ప్రకటన ప్రకారంగా అక్టోబరు 7 తేదీ నాటికి నామినేషను కాగితాలు దాఖలుకావలెను.

బ్రిటిష్‌వారిపై యూదుల బెదరింపు

యెరూషలేం, సెప్టెంబరు 30: రహస్యంగా రేడియోప్రచారం చేయుచున్న ఇర్గున్ జహీలూమీ బ్రిటిషువారిని బెదరిస్తూ యిలా ప్రచారంచేశాడు.

ఇకముందు మధ్య ప్రాచ్యంలో బ్రిటిషువారికి గల నూనెనులను నూనె శుద్ధీకరణ యంత్రాలను ధ్వంసంచేయుటకు యూదులు పూనుకొనెదరు. యోర్దానునదికి యిరువైపులను యూదీయరాజ్యమును ప్రతిష్ఠించుటకు యూదులు పూనుకొనగలరు.

పాలస్తీనా రేడియోలో యిలా ప్రకటింపబడెను:

పాలస్తీనాలోని అరబ్బుల ప్రతినిధులు లండనులో జరుగనున్న పాలస్తీనాసభకు వచ్చేవారం వెళ్లవలసియున్నారని నమ్మకముగా తెలియుచున్నది.

కాని నేడు పాలస్తీనాలోని అరబ్బుల హైయరకమిటి కార్యదర్శియైన డా॥ ఖాలిదీగారు తమ హైయరు కమిటీతరఫు ప్రతినిధులు యెవ్వరునూ లండనుసభకు పోవలదనియు, హైయరకమిటీవారి నిర్ణయము ఏమిన్నీ మార్చు చెందలేదనియు చెప్పెను.

మొత్తంమీద 31½ లక్షల మణులకంటే ధాన్యం సేకరించలేక పోయిందనీ, ప్రసాదుగారు వెల్లడించారు.

రాజేంద్ర ప్రసాదుగారు బీహారు మంత్రులతోనూ, వ్యవసాయశాఖ, ఇతరశాఖల ఉద్యోగులతోనూ, ఆహారవిషయమై చర్చలు జరిపారు.

కృష్ణమీనన్ ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

తదితరాలకు స్పష్టమైన సమాధానమేదీ ఇవ్వకూడాక ఢిల్లీకి వెళ్లిపోవలసి వచ్చినదనే అనుకోవలసి వస్తుంది. రష్యా ప్రస్తుత పరిస్థితులు చట్టిదూరాన్నే మనం ఆశ్చర్యపడేటట్లుగా ఢిల్లీలనే తెలుస్తున్నది. రష్యా వెంటనే మనకేమీ సహాయపడజేయదనీ అనుకోరాదు. రష్యా ఆహారపరిస్థితి చక్కబడినతర్వాత, కొంత సహాయం లభ్యంకాగలదని మనం ఆశించవచ్చు.

లండనులోని ఆర్జెంటైనా రాయబారిని కూడా చూశాను. భారతదేశానికి ఆర్జెంటైనా ఇచ్చుగల ఆహార సహాయాన్ని గురించి ఇతడితో ప్రస్తావించాను. భారతదేశంలో కొత్త కేంద్రప్రభుత్వం ఏర్పడక పూర్వమే ఈ ప్రస్తావన జరిగింది. ఆర్జెంటైనాకు వెళ్లిన దిలాన్ చక్కగా లోదౌత్యానికి లండన్‌లో నా సంప్రతింపులు ఏవిధంగానూ అడ్డుపడకపోవు."

కమ్యూనిస్టు పార్టీతో తన కేమీ పొత్తు సంబంధంలేదని కొరణంచేశ మోలటాఫ్‌తో సంప్రతించడానికి తనను భారత ప్రభుత్వం నియమించినందువల్ల అర్థంలేని మాట అని మీనన్‌గారు తెలుపుతున్నారు. "పారిస్‌లోవుండగా నాతరఫున ఇంటర్ ఫ్యూజ్ ఇవ్వడానికి ఎవరికీ అధికారం ఇవ్వలేదు. ఒక్క రాయిటర్ విలేఖరిమాత్రమే నన్ను నాల్గు ఐదుసార్లు చూశాడు. మోలటాఫ్‌తో సంప్రతించానని మాత్రమే ఆ విలేఖరికి చెప్పాను."

వివిధ దేశాలతోనూ మిత్రభావాన్ని పెంపొందజేసుకోడానికి భారతదేశ కేంద్రప్రభుత్వం నిర్ణయించిన విధానంవల్లనే తాను మోలటాఫ్‌ను చూసినట్లు మీనన్‌గారు అంటున్నారు. ఒకదేశాన్ని తోసి"ని రాజనడానికి మరొకదేశంతో స్నేహాన్ని కోరుతున్నామనడం శుద్ధ కపటప్రచారమనిపించుకుంటుంది. కపటాత దృష్టితో ఏదో ఒక దేశంతో ప్రత్యేక సంబంధాలు ఏర్పాటు చేసుకుంటామని భారతీయులమైన మేము ఎప్పుడూ చెప్పలేదు. అది మాకర్థరతి అయినట్లు మేము ఎక్కడా సూచించలేదు. ఈ రాజ్యకూటాలతో మాకెట్టి ప్రమేయమూ వుండదు. సాధ్యమైనంతవరకు ప్రతిదేశంతోనూ స్నేహసంబంధాలను పెట్టుకోవాలనే స్వతంత్ర విధానాన్నే అవలంబిస్తాము. ఒక దేశంతో స్నేహంగా వున్నందువల్ల మరొకదేశంతో స్నేహంగా వుండకూడదనే భావంతో మేము ఏకీభవించము."

ఇక మీ కార్యక్రమం ఏమిటి, ఏదేశానికి వెళ్లుతారు అని రాయిటర్ ప్రతినిధి ప్రశ్నించగా కృష్ణమీనన్‌గారు ఇలా బదులుచెప్పారు.

"వీలునుబట్టి ఒక్కొక్క దేశాన్ని క్రమేపీ చూస్తాను. ముందుగానే కార్యక్రమాన్ని దేన్నీ నిర్ణయించుకోలేదు. నా కార్యక్రమాన్ని నేనే ఏర్పాటుచేసుకుంటాను. పైగా, నేను ప్రభుత్వ ఉద్యోగినికాదు. ఈవిధంగా పర్యటనలు చేస్తూనే నాఘనతకికి నేను సంపాదించుకోవలసి వున్నది. పరిస్థితి ఎంతవరకు వీలుగావుంటే అంతవరకూ ప్రస్తుతం పారిస్‌లో ప్రారంభించిన రాయబారాలను కొనసాగిస్తూనే వుంటాను. ఇండియా ప్రభుత్వ అనుమతిలేనిదే నేను ఎట్టి ప్రకటనలూ చేయడానికి వీలేదనే విషయం మీకు తెలిసినదే.

మాస్కోకు ప్రయాణం

దీన్నిబట్టి కృష్ణమీనన్‌గారు త్వరలో మాస్కోకు బహుశః వెళ్లవచ్చునని ఊహించవలసివస్తున్నది. "ఇండియా లీగు కార్యకలాపాలను గాని, విద్యార్థుల వ్యాసంగాలను గాని వదలుకోను," అని కూడా మీనన్‌గారు అంటున్నారు.

మీనన్‌గారితో సంభాషణ వచ్చి తెలిసిన మిగతా అంశాలు: కృష్ణమీనన్‌గారు మోలటాఫ్‌తో మాట్లాడుతున్నప్పుడు డిప్యూటీ హైకమిషనర్ వెళ్లాలేకగారు హాజరు కాలేదు.

సోవియెట్ విదేశాంశ కార్యదర్శి విషిన్‌స్కీ మీనన్‌గారిని కలుసుకొని మాట్లాడవలెనని తహతహలాడుతున్నారు గాని, మీనన్‌గారికి ఇందుకు వ్యవధిలేక పోయింది.

పారిస్‌లోని రాజకీయవేత్తలు, కృష్ణమీనన్‌గారు తమ దేశమునకేటట్లు ఫర్ శామ్యూల్ రంగనాథన్‌గారు కొన్ని ఏర్పాట్లు చేశారు. "రాజకీయవేత్తలచుట్టు నుండినానాలు అవ్యవస్థలు పడ్డవనిగాని, ఏ తీవ్రమైన కలుసుకోవలసిందీ తేడీలు నిర్ణయంకాలేదు," అని మీనన్‌గారు అన్నారు.

మాస్కోకు వీరు స్వతంత్ర భారతదేశ ప్రతినిధులుగా వెళ్లుతారా అని ప్రశ్నించగా మీనన్‌గారు ఇలాఅన్నారు: "ప్యూయోర్కు కూడ ఇప్పటివరకు రాజకీయ సంబంధాలులేవు. ఇప్పుడైనా ఇండియాప్రభుత్వం ఎవరు లేగినవారో వారిని నియమిస్తుంది."

తన ప్రయాణఖర్చులను ఇండియా ప్రభుత్వమే భరించవలసి, కిట్టన్స్ అధికారులకు చూపడానికి తనకద్ద ప్రభుత్వ అనుమతిపత్రాలు వున్నవనీ మీనన్‌గారు తెలియజేశారు.

సుభాస్ బోస్ ఇండియాలోనే ఉన్నాడు

లాహోర్ పత్రిక కథనం

లాహోరు, సెప్టెంబరు 30: సుభాస్ చంద్రబోస్ జపానులోనే వున్నాడనీ, భారతదేశంలోనే వున్నాడనీ భారతదేశ ప్రథమ సర్వసేనాధిపతి కావాలని ఆశిస్తున్నాడనీ సివిల్ మిలిటరీ గెజెట్ పత్రిక కలకత్తా విలేఖరి ఒక వార్తను పంపించాడు. ఈ వార్తను ఈ పత్రిక మొదటి పేజీలో పెద్దపెద్ద అక్షరాలతో అచ్చువేసింది.

సుభాస్‌చంద్రబోస్ ప్రస్తుతం ఒక హిందూముస్లిం సమాజానికి అతి విశిష్టగా వున్నాడనీ, తన కుటుంబంవారికి ఒకలేఖ కూడా వ్రాశాడనీ ఇదే విలేఖరి తెలియజేస్తున్నాడు.

"కాంగ్రెస్ అధ్యక్షుపదవిని పొందాలనే వాంఛ సుభాస్‌బాబుకు లేదు. నిర్మాణ కార్యక్రమాన్ని సాగించడానికి నీలుగా ప్రథమ భారతీయ సర్వసేనాని కావాలని కోరుకున్నాడు. బర్మా మలయాలలో భారతజాతీయ సేనను నిర్మించిన తాను సర్వసేనాధిపతి హోదాను కాంక్షించడానికి యోగ్యతవున్నదని సుభాస్ బాబు ఉద్దేశం. బోస్ వాంఛను పండిట్ నెహ్రూకు సైతం తెలియజేసినట్లుకూడా ఈ వర్తమానం తెలుపుతున్నది. (అ. అ. ప్రె.)

శాంతి స్థాపనమునకు తగిన పరిస్థితు లేర్పడ లేదు

ఫీల్డు మార్షల్ స్మట్సు ప్రకటన

లండన్, సెప్టెంబరు 30: 'అధమపక్షము ఒకతరమువరకు, బహుశః ఆటుతరువాత ఒకతరమువరకు అంతర్జాతీయ యుద్ధము జరుగుట అసంభవమని నేను నమ్ముచున్నాను. ఐనప్పటికి ఆటుతరువాత ప్రపంచములో స్థిరమైన శాంతి యేర్పడుట కవసరమైన నూతన భావము, మనస్తత్వము నాకు కనబడుటలేదు' అని గత రాత్రి ప్యారిస్‌నుండి బ్రాడ్ కాస్టు ఉపన్యాసము గావించుచు ద. ఆఫ్రికా ప్రధాని ఫీల్డు మార్షల్ స్మట్సు చెప్పెను.

'మిత్రసంస్థవారిని, ప్యారిస్ శాంతిసభవారిని ఆరంభించుచున్న భయము శాంతి సంబంధమగు యేర్పాట్లకు భంగకరము. గొప్ప రాజ్యములవారు పాతబడిపోయిన వ్యవహార పద్ధతులతో ప్రమేయము లేకుండా స్థితిగతుల నన్నిటిని జాగ్రత్తగా పరిశీలించి, పునర్విచారించనప్పుడే ప్రపంచములో శాంతి యేర్పడును. ఈ వారము పత్రికా ప్రతినిధుల సభలో స్టాలిన్ జెలిబుచ్చిన అభిప్రాయములు, పరిమితుల మనకు సంతోషము కలిగించుచున్నవి. కాని యిప్పుడు భద్రతా సంఘ సభల

లిప్టన్ లిమిటెడ్

ఉత్తమ తరగతి టీల

బ్లెండర్లు, డిస్ట్రిబ్యూటర్లు

ఈ క్రిందివాటిలో కావలసినదాని నెన్నుకొనుడు:

అకుపచ్చ లేబిల్: ఉత్తమ డార్జిలింగ్. కేవలము కొండలపై పెరిగిన తేనె మాత్రమే తుంచెడి మృదువైన పరిమళము, రుచి కలిగిన ఉత్తమ రకపు డార్జిలింగ్ టీ. వెల పౌను 1-కి రు. 3/-

పసుపు పచ్చలేబిల్: కోమలమైన పరిమళము, రంగు, బలము కలిగిన ఎన్నికయిన ఇండియన్ టీల సమ్మేళనము. ప్రపంచ మంతటను ప్రసిద్ధిపొందినది. వెల పౌను 1-కి రు. 2/3/-

ఎర్ర లేబిల్: బలమును, తృప్తిని, పూర్తియైన రుచిని, ఆనందమును ఇచ్చెడి శ్రేష్ఠమైన టీమిశ్రమం. వెల పౌను 1-కి రు. 2/-

హిమాలయన్: మీరు హిమాలయన్ టీల పరిమళము కొరకు పరుగులెత్తుచున్నారా? వెల పౌను 1-కి రు. 1/14/-

నీలి లేబిల్: బలకరము, రుచికరము, ధరవరుటిలో మనుటకు ఉత్తమమైన టీ. దీని మనయోగించు కుటుంబాలు చాలా కొనసాగించుచున్నవి. వెల పౌను 1-కి రు. 1/10/3

బ్రూకాండ్: టీగార్డన్స్: కాంతివంతము, బంగారు రేణువులు గలవి, ఒక పౌను కొనగల వన్నెకత్తువంటి టీ విశ్వాసి టీమిశ్రమములు. వెల పౌను 1-కి రు. 1/12/-

లిప్టన్ వారు

సదా ముగా మీ కొరకు మేళవింతురు

ETK 105TS



గతమాసం ఢిల్లీలో జరిగిన అఖిలభారత కాంగ్రెస్‌కమిటీ సమావేశ సందర్భంలో ఏర్పాటుచేయబడిన ప్రదర్శనంలోని ఒక చిత్రం.

కుమారన్

శ్రేష్ఠమైన కాఫీ

త్రాగి ఆనందించుడు

తయారు చేసినది.

కుమారన్ కాఫీ వర్క్స్,

శేలం.

Telegram : "Santha" ఫ్యాక్టరీ - "తిరుచినాపల్లి"

ఒరిజినల్

శాంతా వజ్రములు

(రిజిస్టర్డు)

రాయలు స్టాండర్డు వజ్రములు

(రిజిస్టర్డు)

వి. పి. పి. ఆర్డర్లు వెంటనే గమనించబడును.

ప్రొప్రయిటరు:— వి. పి. నరసిమ్మలునాయుడు,

బిగ్ బజారు : : తిరుచినాపల్లి.

ఆరోగ్యము బలము యిచ్చు పటేలు బిస్కత్తును

వుపయోగించుడు.

చేతితో తాకబడక, పెషినరీతో శాస్త్రీయముగా తయారుచేయబడినది.



పటేలు బిస్కత్తు ఫ్యాక్టరీ, పెరంబూరు, మద్రాసు

గాంధిజీ నాయకత్వాన భారతీయుల స్వాతంత్ర్యయాత్ర

గాంధిజీ 78 వ జన్మదినోత్సవం నేడు భారతదేశంలోనే గాక ప్రపంచమంతటా జరుగుతుంది. భారతీయులు గమ్యస్థానానికి చేరువలోకి వచ్చినారు. స్వాతంత్ర్య ప్రాంగణమును చేరినామని గాంధిజీయే ప్రకటించినారు. స్వాతంత్ర్యం అంటే వారి అభిప్రాయం ఏమిటో, భారతీయులు ఏలాంటి స్వాతంత్ర్యాన్ని అనుభవించాలని వారు వాంఛిస్తున్నారో, కుమారప్పగా రీవ్యాసంలో వివరించారు.

సాధారణంగా స్వాతంత్ర్యానికి అభావాత్మక ప్రాధాన్యం ఉన్నది. స్వాతంత్ర్యం అంటే ఎలాంటి కర్తృత్వమూ లేకుండా ఉండటమే. భారత స్వాతంత్ర్య పోరాటానికి గాంధిజీతోడ్పాటు ప్రజాదృష్టిని దృక్పథాన్ని ఈఅభావాత్మకమునుండి వాస్తవాత్మకమునకు మార్చుటలో నే విశేషంగా ఉంది.

ఇంతవరకూ ఏదేశము ఏ జాతి స్వాతంత్ర్యము సంపాదించినా, అది విధ్వంసక చర్యలవల్లనూ, తీవ్రప్రతిఘటనవల్లనే. కాని భారతీయులకు గాంధిజీ నూతన మార్గమును చూపించారు. విధ్వంసక కార్యక్రమంద్వారా గాక, నిర్మాణాత్మక కార్యక్రమంద్వారా స్వాతంత్ర్యము సాధింపవచ్చునని ప్రకటించారు. ప్రబోధించారు ప్రత్యక్షంగా చూపించారు. జాతీయ జీవనానికి నూతన రూపు, తేజస్సు, తత్వం కల్పించారు.

ప్రప్రథమంలో గాంధిజీ భారత రాజకీయరంగమున ప్రవేశించినప్పుడు, వారను సరించిన విధానము, సాగించిన పోరాటము ప్రధానముగా అభావాత్మకమే.

ఒకప్పుడు గాంధిజీ బ్రిటిష్ సామ్రాజ్యమును విశ్వసించినారు. కాని 1914-18 యుద్ధానంతరము గాంధిజీ భ్రమపడితిమని గ్రహించారు. ఆ యుద్ధములో, వారు వారి దేశము బ్రిటన్‌కు అనేకవిధాల సహాయపడింది. యుద్ధమంతా అయిపోయిన తరువాత బ్రిటిష్‌వారు తమ వాగ్దానాలను పాలింపకపోయినారు. ఇంక బ్రిటిష్‌వారిని విశ్వసింప లేమనుకున్నారు. భారతీయులు విశ్వాసానికి పాత్రులు కారు గనుక, ఇంక వారు భారత పాలకులుగా ఉంటానికి తగరని గాంధిజీ నిశ్చయించుకున్నారు. వారికి ఇష్టం లేకపోయినా అనుభవంమీద అలాటి నిశ్చయానికి రాక తప్పింది కాదు.

ఇదే మన స్వాతంత్ర్యోద్యమంలో, పోరాటములో ప్రథమదశ-బ్రిటిషు పాలనమును అంతమొందించుట. నేటికి మనలో చాలామందికి స్వాతంత్ర్యం అంటే బ్రిటిషు ఆధిపత్యం తొలగటే.

కాని గాంధిజీ అనతికాలంలోనే అసలు ముఖ్య విషయాన్ని గుర్తించినారు.

[శ్రీ భరతన్ కుమారప్ప]

స్వాతంత్ర్యం అంటే పరిపాలనాధికారం బ్రిటిషు వారినుండి భారతీయుల వశం కావడమే కాదని గ్రహించినారు. ఇందువల్ల సామాన్య ప్రజకు ఏమీ ప్రయోజనము ఉండదని ప్రకటించారు. ఇంతవరకూ భారతీయులను బ్రిటిష్‌వారు పాలించుతూ ఉన్నారు. ఇకమీదట భారతీయులే పాలిస్తారు. ఇందువల్ల ప్రజాబాహుళ్యానికి జరిగేదేమిటి అని గాంధిజీ తననూ దేశాన్నీ కూడా ప్రశ్నించినారు. ప్రజలకు కావాల్సిందల్లా మర్నాడు ముద్దలేస్తుందా? తెల్లవారితే ఎట్లా? ప్రజలకు ప్రధానమైనది ఆర్థిక స్వాతంత్ర్యంగాని రాజకీయ స్వాతంత్ర్యం కాదని వివరించినారు. వారు రాజకీయ బానిసత్వం నుండి కంటే ఆర్థిక బానిసత్వంనుండే విముక్తి పొందాలన్నారు. ఆ లక్ష్యాన్ని పొందడానికి ప్రయత్నము ప్రారంభించినారు.

ప్రజలు నెమ్మదు అంటుకుపోయిన డొక్కలతో ఆర్థదిగం బరులుగా, అపరిశుభ్రంగా, అజ్ఞానులుగా, మూఢులుగా ఉంటున్నారూ అంటే వారికి తగిన వ్యాపకం, ఫలప్రదమైన వృత్తిలేక పోవడమే కారణం అని హెచ్చరించినారు. ఇంతవరకూ వారికి జీవనోపాధిని

(6-వ పేజీ చూడుడు)

"మహాత్ముని నాయకత్వానే మనం గమ్యస్థానాన్ని చేరుతాం"

[పండిట్ జవహర్ లాల్ నెహ్రూ]

అనేక సంవత్సరములనుండి గాంధిజయంతినాడు మనము నిర్మాణకార్యక్రమమును తీవ్రముగ కొనసాగించియుంటిమి భారతస్వాతంత్ర్య సాధనకు ఆత్మార్పణము గావించు ప్రతిజ్ఞగైకొని యుంటిమి ఉన్నతాదర్శములపైనను, మానవస్వాతంత్ర్యముపైనను మనదృష్టులను లగ్నముచేసి, మనలను ఉత్సాహపరిచిన మహానాయకుడు గాంధియెడల మనప్రేమాతిశయమును గౌరవమును వెల్లడించుట గాంధిజయంతి ఉత్సవసమయమునసరిపాటియైనది. సాధారణముగా రాజకీయములలో పాల్గొనువారు అనేక క్షుద్రవిషయములలో తగలుల్కొని ఆ ఉన్నతాదర్శములను మరచుచుందురు. ప్రధాన విషయములలో రాజీపడుచుందురు. కాని, త్రోవ దప్పినప్పుడు మనలను సరియైన మార్గములో పెట్టుటకును, భారతదేశము యేఉన్నతాదర్శములకు నడుముకట్టి నిల్వవలెనో నిరంతరముగా మనకు బోధించుటకును మహాత్ముడు అప్రమత్తుడను కావలివానివలె పనిచేయుచుండెను. కనుక ఈ రోజులలో, క్రొత్తసమస్యలను, ప్రధాన సమస్యలను మన మెదుర్కొనుచున్న ఈ రోజులలో చెట్లనుచూచి అడవిని మరచిపోరాదు. గాంధిమహాత్ముడు ఏ స్వాతంత్ర్య మహోద్యమమునకు, ఏ మానవ స్వాతంత్ర్యోద్యమమునకు నడుముకట్టి నిలిచియుండెనో ఆ ఉద్యమమునకు ఆత్మార్పణము గావించుచున్నట్లు ఆ మహాత్ముని మనము ప్రతిన గైకొనవలెను. ఆయనకు అత్యంత ప్రియమైన విధమున మనము ఈపని చేయవలెను. కేకలు వేయుటవల్లను, ప్రదర్శనములు చేయుటవల్లను ఈ పని జరుగదు. ఆయనకు అత్యంత ప్రియమైన నిర్మాణ కార్యక్రమమును చేపట్టి మనము ఈమహోద్యమమునకు ఆత్మార్పణగావించు ప్రతిజ్ఞగైకొనవలెను. ఆయన నాయకత్వమున స్వాతంత్ర్యము మనయింటి గడపదాకా వచ్చినది. ఇంకను అనేక కష్టములు, అడ్డంకులు కలవు, కాని బుద్ధిశాలియగు ఆయన సలహా ననుసరించియే మనము ఆఖరు చర్యగైకొనెదమనట నిస్సంశయము."

[గాంధిజయంతి సందర్భంలో పండిత నెహ్రూ భారతప్రజ కొసగిన సందేశం.]

ప్రకటన

లేటు నాళం దుర్గయ్యగారి అవిభక్త కుమార్లు నాళం సుబ్బయ్య, వెంకటరుద్రరావు మైనర్లయినందున గార్డియన్ ట్రస్టీలు నాళం విశాలాక్షమ్మ అండ్ భాస్కరుని సుబ్బయ్యగార్లు సా॥ బెజవాడ తరపున యిందుమూలముగా తెలియచేసే దేమనగా, బెజవాడ కొత్తపుండ్లకు సమీపంలో మునిసిపల్ వార్డు 4/148 నెంబరు గల యిల్లు స్థలము మైనర్లకు పెత్తండ్రి నాళం రాఘవులు చనిపోయినందున ఆయనభార్య నాళంసుబ్బమ్మ అనే వెంకటసుబ్బమ్మగారికి కుటుంబ విభాగంలో జీవితకాలంవరకు నివసించి అనుభవించుటకు మాత్రం మనవర్తికిగాను స్వాధీన పరచబడినది. ఆమెకు విక్రయాది సమస్త హక్కులున్నట్లు ఆమె బెజవాడ డిస్ట్రిక్టు మునసబుకోర్టు ఫయిల్ O.S 618/41 నెంబరున ఒక దావావేయగా ఆ దావా తీర్పు మీద అప్పీలు As 254/44 నెంబరు బందరు జిల్లాకోర్టు అప్పీలులో ఆమెకు జీవితకాలం హక్కునూత్రం వున్నట్లున్నూ, దాన విక్రయాది హక్కులు లేనట్లున్నూ, తీరుమానించబడినది. అయినప్పటికిన్నీ సదరు సుబ్బమ్మగారు యితరుల సలహాలకు లోబడి తనకు పూర్ణహక్కు లున్నట్లుగా విక్రయించేయేర్పాట్లు రహస్యంగా లాబూచీగా చేయుచున్నట్లు తెలిసినది. ఆమె జీవితానంతరము ఆమె చేసే అన్యాక్రాంతములు యేమియు చెల్లవు. సదరాస్థికి పైన వుదహరించిన మైనరున్నూ నాళం వెంకటస్వామిగారి దత్తపుత్రుడు మైనరు రాఘవేంద్రరావున్నూ వారసులయ్యున్నారు. లేనిహక్కులు సదరు సుబ్బమ్మకు ఉన్నట్లుగా యెవరయిననూ క్రయం పొందేయెడల అట్టి దస్తావేజులు యెంతమాత్రం చెల్లవు. కనుక ముందుగా తెలియచేయడమైనది.

భాస్కరుని సుబ్బయ్య, అండ్
నాళం విశాలాక్షమ్మల తరపున
పాటిబండ అప్పారావు,
26-9-46. అడ్వకేటు. బెజవాడ.

పాకిస్థాన్ మర్మం

(ఆజాద్. జీవిత సందేశం)

రచయిత, శ్రీ చుండి జగన్నాథం

అంకితం ఆంధ్రకేసరికి. పాకిస్థానీయం కేవలం మన అంతఃకలహం కారణంకాదు. అది మూలంలో పరాయిపాకం. దీని విపులీకరణమే ఇంతగ్రంథం.

ప్రతులకురచయిత, కాంగ్రెస్ ఆఫీస్, ఏలూరు

వెల ఒక రూపాయి

అమ్మకం

అందమైన ఫోల్డింగ్ విసన కఱ్ఱలు, జైహింద్, I. N. A. జిందాబాద్ అని వ్రాయబడిన చక్కని మన్నిక విసన కఱ్ఱలు, అమ్మకమునకుసిద్ధముగయున్నవి. 100 కి రూ 25/- ఆర్డర్లతో రూ 5/- అడ్వాన్సు పంపవలెను.

K. Vasudevan,
11, Narayanappa Road,
China Bazaar, Madras.



కావలెను

స్థిరమైన యుద్యోగములో పనిచేయుటకు మంచి టైపు యంత్రముకల పార్టు హాండు టైపిస్టు స్త్రీపురుషులలో యెవరైనను కావలెను. యోగ్యతలు, స్పీడు అనుభవము, కావలసిన జీతము వివరించుచు యీక్రిందివారికి దరఖాస్తు చేయుడు.

పోస్టు బాక్సు నెం 9, ఏలూరు

లివర్ జెన్

సమపాళ్లలో లేని ఆహారపు ప్రతిఫలము

విశేషించి బుద్ధిబలాన్ను పయోగించి కష్టించే మేధావంతులు, చాలనిదైహిక పరిశ్రమ వల్లా, అలవాటుగా తీసుకుంటూ వుండే ఆహారంవల్లా, నిత్యమలబద్ధకంతో బాధపడుతూ వుంటారు. అట్టివారికి "లివర్జెన్". మరియు అధికంగా కాకాహారముచు గుణవరచును. S. T. L.

IODISOL అయోడిసాల్

(రక్తశుద్ధి ఔషధం)

రక్తశుద్ధిచేస్తుంది. విశేషన సాధనగా పనిచేసి, నరాలను సక్రమస్థితిలో వుంచుతుంది. గనేరియా, కీళ్లవాతం, తుంటినొప్పి, కామర, కురుపులు, చిడుము మున్నగువాటి మూలంగా కలుగు చర్మవ్యాధులను నివారిస్తుంది. అందరు కెమిస్టులవద్దను, జనరల్ మర్చంటు స్టోరులలోను దొరకును. జాబులు యింగ్లీషులో వ్రాయుడు.

తయారుచేయువారు: వెల సీసా ఒకటికి రు. 2/-

THE SOUTH INDIAN MFG., CO. MADURA

వార్ధక్యమునగూడ యువకుడవుకమ్ము

చర్మాన్నంటుకొనియున్న నీ రోగిష్టి యాకారమును చూచి ప్రజలను అపహాసింపనీయకు

యౌవనమునకు ఖరీదు

ఖరీదుకు యౌవనము

నీకు-జీవశక్తి అల్పప్రమాణములో ఉన్నా, నీవు-బలహీనుడవైనా, కృశించినా, అలసట నందినా, ఒకవారము రోజులపాటు 'రెజువిన్' వాడిచూడుము జీర్ణమైన మీ శరీరానికి అవసరములైన ద్రవ్యముల నన్నిటిని 'రెజువిన్' సమకూర్చగలదు. నరాలకూ రక్తానికీ, సమాజమూ, శాస్త్రీయమూ అయిన విటమిన్ ఆహారాన్ని అందించగలదు.

'రెజువిన్' ప్రతి ముఖ్యాంగమునకు ప్రసరించి నిర్జీవములైయున్న ఆయాగ్రంథులను బలపరచును. అకాల వార్ధక్య లక్షణమైన దేహ నిస్సారతను నిరోధించి, ప్రతి రక్త కణాన్నీ నూత్నజీవశక్తితో నింపును.

'రెజువిన్' చికిత్స 2 విధములు. లోనికి, వెలుపలికి, వాడవలెను. దీనిలో నెట్టి రసాయన ద్రవ్యములు లేవు. ఇది కేవలము మూలికలతో తయారు కాబడినది.

'రెజువిన్' వైద్యులందరూ పేర్కొనుటవలన వేలమంది యుపయోగించుచున్నారు. ఏమందు పనిచేయకపోయినా, 'రెజువిన్' మాత్రము అద్భుతముగా పనిచేయును. ఎక్కడన్నా ఒక యింట్లో దీనిని వాడితే చాలు, ఆవూరు వూరంతా దీనిని వాడుతారు.

వెల రూ 5/- ప్యాకింగు, పోస్టేజి ప్రత్యేకము.

AKSIRI DAWAKHANA, KLAN MAHAL,
(A. P.) POST BOX No. 41, DELHI.

జీను, నేనెప్పుడూ తప్పను



కెమిస్టులందరివద్దను, స్టోరులలోను దొరకును.



మీకు కావలసిన రైసు హల్లర్లు, పిండిమిషనులు, సీకాయ మిషన్లు పంపు సెట్లు వీటికి సంబంధించిన యితర స్పేర్ సామానులు, బెల్టింగు, పుల్లీ తదితర మెషినరీ సామానులకు మాకు వ్రాయండి.

ది పాపులర్ మిల్లు స్టోర్సు,
20/బి, యెర్రబాలు చెట్టి వీధి,
జి. టి. మదరాసు.

MEMORY OF Quality STAYS LONG AFTER PRICE IS FORGOTTEN

బ్లడ్ విటా : నీరసించి బలహీనపరచు వ్యాధులు కన్నిటికి సుపయోగపడును. మన భారతప్రజలలో నూటికి 70మంది దైనందిన కృత్యములను చేయుచున్నప్పటికి నిజముగా ఆరోగ్యముచెడి, అన్నివిధములైన అంటువ్యాధులు, అస్థిసంబంధమైన వ్యాధులకు లోనగుచున్నారని వైద్యశాస్త్రప్రవీణులు అభిప్రాయపడుచున్నారు. భారతప్రజానీకములో సామాన్యముగా నున్న వ్యాధులు, క్షయ, మలేరియా, కామెర, జ్వరము, ప్రేగులు సంబంధమైనవ్యాధులు, పాలిపోవుట, జీవశక్తిలోపించుట మున్నగునవియై యున్నవి.

బ్లడ్ విటా : దీనియందు సమపాళ్లలో విటమిన్, ఖనిజద్రవ్యములు, నిరూపితమైన వైద్యగుణము గల అమూల్యములను దేశీయ ఓషధులు చేరియున్నవి.

బ్లడ్ విటా : అనగా చేతనత్వము, జవసత్వములు, మంచి ఆరోగ్యము. ఏ వయసులోనైనా, స్త్రీపురుషులు, అన్నిరుతువులలో, వ్యాధులు, అంటువ్యాధులను నిరోధించు శక్తికలిగియుండుట యని గ్రహింపవలెను. కోరినవారికి వివరములుగల కేటలాగు, డాక్టరు కరపత్రములు పంపబడును.

BLOOD-VITA
Acharyaka Mother Babay
MEDICAL RESEARCH LABORATORY
P.23, CENTRAL AVENUE, CALCUTTA.

డిస్ట్రిబ్యూటర్లు:
సౌత్ ఇండియా కార్పొరేషన్ (మద్రాసు) లిమిటెడ్, 80, కెంబుదాస్ వీధి, మద్రాసు.

మేము రు. 1,000 నవాలుచేస్తాము
ఒక అద్భుత సృష్టి
WE CHALLENGE Rs.1,000
A WONDERFUL INVENTION
MAGIC RING

మా ఉంగరం మాజికు, మెస్మరిజం పవరు సహాయంతో తయారుచేయబడింది. ఇది ఇంద్రజాలంలాగా పనిచేస్తుంది. ఈ ఉంగరం పెట్టుకున్నవా రెవరైనాసరే అతడు తలచుకున్నది ఎంతకష్టమైనదైనాసరె, చేతికి చిక్కనిదైనాసరే, నెరవేరుతుంది. ఇది మిమ్మల్ని ఎట్టిజబ్బులనుండైనాసరే ఏవిధమయిన ప్రమాదాలనుండైనాసరే రక్షిస్తుంది. దుష్టగ్రహదోషమంటదు. మీరు ప్రేమ విషయాలలోను, వ్యవహారాలలోను, ఉద్యోగంలో జయం పొందుతారు. కావలసినంత డబ్బుసంపాదిస్తారు. ఒక్కమాటలో చెప్పాలంటే ఈఉంగరం మీకు అంగరక్షగా పనిచేస్తుంది. ఒకమాటు ఉపయోగించి దీని అద్భుతఫలితాలు తొలిరాత్రే కనిపెట్టండి. ఖరీదు రు. 1-15-0, 3 రు 5 లు 12 ధర రు 18 మాత్రమే. ప్యాకింగు, పోస్టేజికి రు 0-13-0 లు అదికం. 1 (2-69)
పనిచేయలేదని ఋజువైతే ఖరీదు వాపసుచేస్తాం.
MOHINI BHANDAR, P. B. No. 233, (A. P. M.) LAHORE.

రాష్ట్రవార్తలు

విజయనగరం

జెజవాడ వాస్తవ్యులు శ్రీ కనకర నాగరాజుగారికి విజయనగర మారుతీ భక్తసమాజమువారు సన్మానముచేసినారు. సన్మానము మూడు రోజులలో జరిగినది. పురజనులు అనేకమంది సన్మానములో పాల్గొనినారు. మారుతీ భక్తసమాజము తరపున శ్రీ నారాయణబాబుగారు మాట్లాడినారు.

శ్రీ నారాయణబాబుగారు ప్రసంగించిన తరువాత చొప్పల్లి భాగవతార్ నాగరాజుగారిని పూలమాలాలంకృతులనుచేసిరు. 116 సమర్పించుచు దుశ్శాలువలగూడ సమర్పించియున్నారు. తరువాత శ్రీ నాగరాజుగారు సంగీతవిద్యాప్రదర్శనము చేసినారు. విద్యాప్రదర్శనమునకు వైలన్ విద్వాన్ శ్రీ నరసింగరావు నాయుడుగారు వాయులీనమును, మార్దంగి కాగ్రేసర శ్రీ కోలంక వెంకట్రాజుగారు మృదంగమును వాయించియున్నారు. అనంతరము విద్వాంసులకు సమాజము తరపున శ్రీ నారాయణబాబుగారు కృతజ్ఞతా వందనములర్పించినారు.

ప్రొద్దుటూరు

22-9-46 తేది ఆదివారము ఉదయం 9 గంటలకు మునిసిపల్ హైస్కూలుకు సమీపమున నుండు కొత్తగా ఏర్పాటు చేసిన బంగళా మైదానములో చేనేత కాంగ్రెసువారి అధ్వర్యమున జిల్లా చేనేతకాంగ్రెసు సంఘము ఉపాధ్యక్షులగు శ్రీ డి. కె. వర్మగారి అధ్యక్షతను జరిగిన సభకు సుమారు పారిశ్రామికులు 4000 పైబడి హాజరైరి. మహాత్మాజీ శుభ జన్మదినమున ఇక్కడ సమావేశం కావడము మనము అదృష్టవంతులము. మహాత్మాజీ జెప్పిన నిర్మాణ కార్యక్రమమే మనకు శరణ్యము. మనము నిర్మాణ కార్యక్రమమును తప్పక పాటించియే తీరవలయునని వర్మగారు చెప్పగా అందరు ఆమోదించిరి.

గొల్లపాలెం

కాకినాడ తాలూకా గొల్లపాలెం గ్రామంలో 19-9-46 తేదీని, గ్రామపారిశుద్ధ్యసంఘం స్థాపించబడినది: యీసంఘమునకు పాలంకి వెంకటసీతారామయ్య, 2. నేతి కొండలరావు, 3. వెదుళ్లపల్లి వెంకట్రాజు, 4. బాబయ్యాచార్యులు, 5. రవ్వా రత్తయ్య, 6. లంక అప్పన్న, 7. పెంటపాడు సత్తిరాజు, 8. పలికిల దనయ్య, 9. ఎన్. నికోడము యీ తొమ్మండుగురు సభ్యులుగా చేరియున్నారు.

నర్సరావుపేట

రెవిన్యూ మంత్రిగారి పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ క్రొవ్విడి లింగరాజుగారు ఈ రెవిన్యూ డివిజనులో జరిగిన ఆహార సంఘ ఎన్నికల తగాదాల విషయమై విచారించుటకు యిచ్చటకు 19 వ తేదీవచ్చి యిచ్చట కొన్నిగంటలసేపు ఉండి యీ డివిజనునుండి వచ్చిన గ్రామస్థుల సదరు సంబంధమైన అప్పీళ్లను విని తిరిగి ఆరోజునే గుంటూరుకు వెళ్లిరి.

హెూసపేట

ప్రాచీన విజయనగర సామ్రాజ్య చిహ్నముగా ఈ ప్రాంతమునందలి దేవాలయముల నన్నిటిని కలిపి విజయనగర దేవస్థానకాన్సిలని ఒక సంస్థను ఏర్పరచవలయునని ఈ పట్టణమునందలి పౌరులు కొందరు యిచ్చుకొన్న అర్జీపైన మద్రాసు హిందూ దేవాదాయముల కమీషనర్‌గారగు శ్రీ భావరాజు వేంకటకృష్ణారావుగారు ఆ అర్జీయందలి సాధక బాధకములను గుర్తించి విచారించుటకుగాను యీ నెల 28 వ తేదీన యిచ్చటికి వచ్చుటకు తెలియుచున్నది.

చెన్నరాష్ట్ర సహకార సంఘముల రిజిస్ట్రారుగారు యిచ్చటి వివిధ సహకార సంఘములను రెండు రోజులు సందర్శించి తగు సలహాల నొసంగిరి.

నిడదవోలు

నిడదవోలు సెంటరు ఉపాధ్యాయుల మహాజనసభ 21 వ తేదీన నిడదవోలులో, పుళుపోత్తంపల్లి బోర్డు పాఠశాల ప్రధానోపాధ్యాయులగు మ. హా. రా. శ్రీ చుండి, శేషగిరిరావుపంతులుగారి ఆధిపత్యముక్రింద జరుపబడి యీ క్రింది తీర్మానములు గావింపబడెను.

కొవ్వూరు తాలూకా ఉపాధ్యాయుల మహాజనసభ నిడదవోలులో అక్టోబరు 26 వ తేదీన జరుపుబడున్న, కొవ్వూరుతాలూకాలోని బోర్డు పాఠశాలలకు ప్రత్యేకసంఘము ఏర్పరచుటకున్న, ప్రభుత్వము వారిచే తయారుకాబడు నూతన విద్యాప్రణాళికకు ఉపాధ్యాయ సంఘముల సలహాను తీసుకొనుటకున్న తీర్మానించబడెను.

పెనుకొండ

19 వ తేదీ గురువారము సాయంకాలం శ్రీ చవుడారు రంగరావుగారి ఆధిపత్యమున బహిరంగసభ జరుపబడెను. అందు శ్రీ కల్లూరు సుబ్బారావుగారు ముఖ్యముగా మద్రాసుబడ్జెట్టును గురించియు, మద్యపాన నిషేధమును గురించియు, జ్లాపరిషత్తు నిర్మూలనమును గురించియు, విద్యాస్థాన మందలి మార్పులను గురించియు, ప్రతి భారతీయుడు చేయవలసిన కర్తవ్యమును గురించియు ప్రసంగించుచు సెలవొంద, ఉరవకొండలకు సాధ్యమైనంత త్వరగా నీటిసదుపాయము కలుగజేయుటకు ప్రయత్నింపుమని చెప్పిరి. వైశ్యులు ఆహార పదార్థములు యెక్కువగా పండింపవలెనని కూడ చెప్పిరి.

కమలాపురం

కమలాపురం తాలూకా చిన్నచెప్పలపుజరా రాజపాళెం గ్రామంలో నూడా, రంగారెడ్డిగారి అధ్యక్షతన గొప్ప బహిరంగసభ జరుపబడెను. మధ్యాహ్నం జాతీయపతాక ప్రతిష్ఠాపన ప్రార్థన గీతాలను ఎ. పక్కిరప్పగారు పాడిరి. శ్రీయుత సీతారామయ్యగారు జాతీయపతాకాన్ని యెగురవేశి, పతాకాన్నిగూర్చి ఉపన్యసించిరి. 62 యెద్దులు కట్టబడిన రథంమీద జాతీయనాయకుల ఫోటోలు వూరేగింపబడెను.

జీలుగుమిల్లి

పోలవరంతాలూకా కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు మం॥ పేర్రాజారావుగారువచ్చి శ్రీ చాట్రాతి చినవెంకటప్పయ్యగారి అధ్యక్షతన సభచేసి ఈ గ్రామములో గ్రామ కాంగ్రెసు సంఘము ఏర్పాటుచేసినారు. గ్రామ సంఘాధ్యక్షులు, దుర్భాక వెంకటప్పయ్య, కార్యదర్శి. గ. శ్రీరాములు, రే. సుబ్బారావు, ము. లక్ష్మయ్య, పా. ధర్మయ్య, వె. లక్ష్మయ్య, మహమ్మద్ యిబ్రాహిం, కార్యనిర్వాహక సభ్యులుగ యెన్నుకోబడిరి.

సింగరేణి కాలరీస్

ప్రఖ్యాత ఆంధ్ర నాయకులును, ఆంధ్ర పితామహులును అయిన శ్రీ మాడపాటి హనుమంతరావు పంతులుగారి షష్టిపూర్తి ఉత్సవమునందు రాచకీయ విషయములను గురించి చర్చించిరను నేరమును ఊతగానొని పోలీసువారు గత 8 మాసముల క్రిందట మేజస్ట్రేటు కోర్టులో కేసుపెట్టిరి. సెప్టెంబరు 21 న ఆ కేసు తీర్పు చెప్పబడెను. అలీఫ్ (ఎ) ఫారంపై దరఖాస్తు పెట్టి (బి) ఫారం విషయాలు చర్చించిరని మేజిస్ట్రేటుగారు తీర్పు చెప్పుతూ సభను జరిపించిన యువజన కాంగ్రెసు కార్యదర్శి శ్రీ ముక్కా రాజమౌళిగారికినీ, సభాధ్యక్షులు ఓరుగల్లు పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ టి. హయగ్రీవాచారిగారికిని వారం దినములు కారాగారశిక్ష విధించిరి. కాంగ్రెసు కార్యకర్తలు శిక్షను అనుభవింప నొల్లక అలీఫ్ ఫారంపై రాచకీయ ఉపన్యాసము లీయవచ్చునను ప్రభుత్వం వారి ఖానూను బహిర్గత మొనర్చుటకు జిల్లాకోర్టులో మురాఫా చేయుచున్నారు.

తిమ్మనచర్ల

తిమ్మనచర్ల శ్రీ పీ. ఆదప్పచెట్టిగారి పత్రికలో 23 వ తేదీనాడు తాలూకా కాంగ్రెసు కమిటి అధ్యక్షులయిన శ్రీకృష్ణమూర్తిగారి అధ్యక్షతను స్థానిక కాంగ్రెసు కమిటివారి సమావేశము జరిగినది. స్థానికప్రముఖులయిన శ్రీ ఏ. రాయప్పగారు ఎం. ఎల్. ఏ మాటలాడుతూ ఈ గ్రామనీటి కరువును గురించి మెట్టమొదట గమనించవలసిన ముఖ్యత్వాన్ని వెల్లడించి ప్రజలును, కాంగ్రెసుకమిటివారును, ఏకీభవించి ప్రభుత్వమువారిని త్వరలో నీటి స్కీమును చేపట్టవలసిన విన్నవించవలెనని అన్నారు. స్థానికకాంగ్రెసు కమిటికి క్రింద వారు ఆఫీసు బేరర్సుగా ఎన్నుకొబడ్డారు.

క్రియుతులు టి. కెకృష్ణరావుగారు – అధ్యక్షుడు, డా॥ కే. వేంకటేశ్వరులు – ఉ॥ అధ్యక్షుడు, డి. బసిరెడ్డిగారు–కార్యదర్శి, స. వేణుగోపాలస్వామి – ఉ॥ కార్యదర్శి, వ. రామకృష్ణ–కజాంజీ. స్వ. వి.

గుడివాడ

శ్రీ సూరపనేని ప్రభాకరరావుగారి స్మారకసభ గుడివాడ శ్రీనివాస సినిమాహాలులో వేదాంతకవిగారి అధ్యక్షతను జరిగినది. శ్రీ సూరపనేని ప్రభాకరరావుగారిని ప్రశంసిస్తూ శ్రీసూరపనేనిసుబ్బయ్యగారు, యస్. వి. యస్. ప్రసాదరావు, ఆచార్య ఆత్రేయగారు, అడ్డుమిల్లి ప్రభాకరరావుగారు, తెలుగుతల్లి, ఆకాజ్యోతి, సత్యాన్వేషణము అదిగాగల శేషగిరిరావుగారు మాట్లాడారు. శ్రీ ప్రభాకరరావుగారు నాటకములలో నటించి అసమానకీర్తి గడించారు.

నాటకకళాదురంధరుడుకాక, జాతీయోద్యమంలో కూడ పాల్గొని కారాగారశిక్షను అనుభవించిన యోగ్యుడు. సంఘసంస్కరణకు తాను స్వయంగ ఆదరణలో పెట్టి ఆదర్శమయ్యాడు. వీరి కుటుంబసహకారము "తెలుగుతల్లి" నాటకము ప్రదర్శింపబడింది. యెనిమిదివందల రూపాయలు జహూకరించారు. శ్రీ వేదాంతకవిగారు ఈ నీరుని కుటుంబ పెద్దవాడనువరకు ఏటా 116 రూపాయలు యిస్తామని వాగ్దానముగా చేశారు. శ్రీ ఎస్పెషిషర్ నాట్యమండలి తరపున ప్రభాకరరావుగారిపేరుతో ప్రతి సంవత్సరమూ ఉత్తమనాటక ప్రదర్శనకు బహూకరించే నిమిత్తము ఆంధ్రనాటక కళాపరిషత్తువారికి స్కీము పథకమునకు రాసుగా తరపుగా శ్రీ అడ్డుమిల్లి శేషగిరిరావుగారు అందజేశారు.

టెండరు

గవర్నమెంటు ఆఫ్ మద్రాసు.
ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంట్.
మాచ్‌ఖండ్ హైడ్రోఎలక్ట్రిక్ స్కీమ్

మాచ్‌ఖండ్ ప్రాజెక్టు ప్రాంతములో తాత్కాలికపు గుడిసెల కాలనీ నిర్మించుట

రుద్రమూ జలపాతమువద్ద మాచ్‌ఖండ్ ప్రాంతములో తాత్కాలికపు గుడిసెల కాలనీ నిర్మించుటకు, యీ క్రింది సంతకసుదారుకు 1946 అక్టోబరు 23 వ తేదీ మధ్యాహ్నము 3 గంటలకు లోపుగా చేరునట్లు సీలుచేయబడిన టెండర్లు కోరబడుచున్నవి.

ఈ క్రింది యుద్యోగులకు రూ 10, రూ 2 చెల్లించి క్రమముగా టెండరు సెట్టులు, సామగ్రుల ముత్తపు షెడ్యూలు బడయవచ్చును.

1. క్రింది సంతకముదారు.
2. ఎక్జిక్యుటివ్ ఇంజనీర్, పి. డబ్ల్యు. డి. కోరాపెట్ డివిజన్, కోరాపెట్, ఒరిస్సారాష్ట్రము.
3. ఎగ్జిక్యుటివ్ ఇంజనీరు, మాచ్‌ఖండ్, హైడ్రో ఎలక్ట్రిక్ స్కీమ్ డివిజన్, మహారాణిపేట, పోస్టు, విశాఖపట్టణము.

నిర్ణీతములైన ఫారములలో, సకాలములో దాఖలుచేయబడని టెండర్లు నిరాకరించబడును.

22, నార్తు బీచిరోడు, మద్రాసు. 28-9-46.
(సం.) పి. ఎం. చెంగప్ప, సూపరింటెండింగుయింజనీర్, నిర్మాణశాఖ.

టెండరు నోటీసు

గవర్నమెంటు ఆఫ్ మద్రాసు.
ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటు.
మాచ్‌ఖండ్ హైడ్రోఎలక్ట్రిక్ స్కీమ్

సిమెంటు, యినుపసామగ్రి పనివారు మొదలగువాని రవాణా.

రుద్రమూ జలపాతమునకు సమీపమందున్న మాచ్‌ఖండ్ ప్రాజెక్టు ప్రదేశమునకు దారిలో నున్న ప్రదేశముల నుండియు, విశాఖపట్టణము, కొత్తవలస, బొబ్బిలి రెయిల్‌హెడ్సునుండియు సామానులు, పనివారిని పంపుటకు సీలుచేయబడిన టెండర్లు యీ క్రింది సంతకము దారునకు 24-10-1946 తేది మధ్యాహ్నము 3 గంటలకులోపున చేరునట్లు పంపవలెను.

ఈ క్రింది యే ఆఫీసునుండియైనను దరఖాస్తుమీద సుచితముగా టెండరు నోటీసు బడయవచ్చును.

(1) క్రింది సంతకముదారు
(2) ఎగ్జిక్యుటివ్ ఇంజనీర్, పి. డబ్ల్యు. డి. కోరాపేట్ డివిజన్, కోరాపేట్, (ఒరిస్సారాష్ట్రము.)
(3) ఎగ్జిక్యుటివ్ ఇంజనీర్, మాచ్‌ఖండ్, హైడ్రో ఎలక్ట్రిక్ స్కీమ్, మహారాణిపేట, పోస్టు విశాఖపట్టణము.

నిర్ణీతమైన ఫారములో సకాలమున పంపని టెండర్లు నిరాకరింపబడును.

(సం) పి. ఎం. చెంగప్ప,
సూపరింటెండింగు ఇంజనీరు, నిర్మాణశాఖ.
21. నార్తు బీచ్ రోడ్డు. మద్రాసు.
23-9-1946.

ఇండియన్ బ్యాంక్ లి.

హెడ్ ఆఫీసు :
"ఇండియన్ బ్యాంక్ బిల్డింగ్స్"
నార్త్ బీచిరోడ్, మదరాసు.
బ్రాంచీలు ఆఫీసులు :
మెస్సర్లేడ్. ట్రిప్లికేన్. మైలాపూరు. యెగ్మూరు. బ్యాగబాడుపేట్. జోంటురోడ్డు. పరకుపాకం. బొంబాయిలోను, మద్రాసు ప్రెసిడెన్సీలో అన్ని ముఖ్యమైనస్థలాల్లో బ్రాంచీలు వడ్డీఆదాయము కలవు జారీచేసిన చందా చేయబడిన మూలధనము రు. 68,71,800
చెల్లించినమూలధనము .. 48,90,215
నిలువనిధులు .. 55,00,000
30-6-46 తేదీకి డిపాజిట్లు 17 కోట్లుపైగా

అన్నిరకముల బ్యాంకింగు వ్యాపారము చేయబడును
వివరములకు బ్యాంకు యే ఆఫీసునైన వ్రాసి తెలిసికొనవచ్చును.

ఎస్. గోపాల అయ్యర్.
కార్యదర్శి.

N.B. 103

అనుభవశాలులు
ఏతలనూనెను
వాడెదరో
మంగలికి తెలుసును



కేశముల విశిష్టత స్పష్టంగా తెలుస్తూనే ఉంటుంది. సాధారణంగా ప్రతిమంగలి, మాడునుబట్టి వచ్చినవాడు, ఎట్టి కేశతైలముల నుపయోగించేదీ గమనిస్తూనే యుంటాడు. తనవద్దకు అలవాటుగా వచ్చేవానిని చూచినప్పుడల్లా "బహుశః మీరు తలకురాచేది ఫలానా నూనె కాదండీ" అని అంటూ వుంటాడు. కాని జబాకుసుమ్ వుపయోగించే వానితో మాత్రం "బహుశః" అని అనక్కర లేకుండానే సూటిగా మీరు జబాకుసుమ్ రాస్తారని అంటాడు.

అదే జబాకుసుమ్ ఎల్లప్పుడు

సి.కె.సెన్ అండ్ కొంపెనీ లిమిటెడ్, జబాకుసుమ్ హౌస్, కలకత్తా
TG.J5/546

పుష్పము మీ అదృష్టమును తెలుపును

ఏదైన పువ్వుపేరు వ్రాసి మీ పేరు, చిరునామాతో మాకు పోస్టుకార్డు పంపండి. రాబోయే 12 నెలలకు మీభవిష్యత్తును గూర్చిన వివరాలతో కవరును రూ 1-4-0 కు (తపాలా కర్చులు ప్రత్యేకము) మీకు పంపుతాము. ఆ వివరాలలో అనేకవిషయములతోబాటు ముఖ్యంగా మీ వ్యాపారలాభనష్టాలు, ఉద్యోగములో అభివృద్ధి, నౌకరీ బదిలీ, పుట్టుక, వివాహము, ఆనందము, శారీరకబాధలు, దుష్టగ్రహబాధలనుండి రక్షింపబడుటకు మార్గము సూచింపబడును. ఒకసారి చూచినచో మా జోస్యపు నిజాయితీ మీకు ఋజువు కాగలదు. 6(2-70)

SHREE MAHAVIR SWAMI JYOTISH KARYALAYA,
(A. P. M.) KARTARPUR ((JULLUNDUR)

అసలు రంగూను కమలములు
సన్ క్వాలిటి

రంగూనులో మాయొక్క సొంత ఎలక్ట్రిక్ కమలములు సానలో కమలము పనిలో ప్రసిద్ధిపొందిన బర్మావారివల్ల అసలు కమలములవలె పట్టులువేసి (కమలములు పొడిచే) మెరుగుచేసి తయారగు సూర్యమార్కు సన్ క్వాలిటి రంగూన్ కమలములు అసలు కమలములవలె యుండు నని వుత్తరవాదము. (ధర పట్టీ ఉచితము)

సన్ కెమికల్ డైమండు కంపెనీ
437, సావుకారుపేట – – – మద్రాసు.
G. P. S.

స్త్రీలసంబంధమైన వ్యాధులన్నిటికి
పటువైన ఈ టానిక్కు స్త్రీలకు కలుగు అన్నిరకముల గర్భాశయవ్యాధులకును, తదితరమగు కఠిన వ్యాధులకును రామబాణమువలె పనిచేయును.
మీ కెమిస్టు నడగండి.
విజయ ఫార్మసీ, తిరుచూరు.

VIJAYA
GHARBINOL
AN IDEAL UTERINE TONIC
THE VIJAYA PHARMACY, TRICHUR

ప్రకటన

మద్రాసురాష్ట్ర చేనేతపారిశ్రామిక సహకారసంఘం సంతోషపూర్వకముగా, యీ క్రింది ప్రకటనను, సేలం, మధుర, గుంటూరు, కర్నూలు, మద్రాసు, జిల్లాల పత్రికలు అడ్డకపురంగు పనివారికొరకు చేయుచున్నది. పై సంఘముయొక్క సేలం, మధుర, తెనాలి, కర్నూలు, ట్రిప్లికేను గిడ్డంగి (మద్రాసు) సహకార విక్రయశాలలో అలిజరైను రంగులు అమ్ముబడై అనుమతిని పై సంఘమునకు మద్రాసు ప్రావిన్షియల్ టెక్స్టయిల్ కమిషనరువారు దయతో ఇచ్చియున్నారు. పైనచెప్పిన విక్రయశాలలయొక్క అడ్రసులు యీ క్రింద తెలుపబడినవి.

1. సహకారచేనేత విక్రయశాల, నెం. 247, బజారువీధి, సేలం.
2. సహకారచేనేత విక్రయశాల, నెం. 20, సౌత్ చిత్రవీధి, మధుర.
3. సహకారచేనేత విక్రయశాల, నెం. 1411, మెయిన్ రోడ్డు, తెనాలి.
4. సహకారచేనేత విక్రయశాల, నెం. 1/460, చాకి బజారువీధి, కర్నూలు.
5. ట్రిప్లికేన్ సెంట్రల్ గిడ్డంగి, నెం. 13, తణికాచలపిళ్ల వీధి, ట్రిప్లికేన్, మద్రాసు.

పైనచెప్పబడిన విక్రయశాలలలో అలిజరైన్ రంగులు పౌను 1 కి రూ 9-13-5 చొ॥ (నేల్సపన్నుతోసహా) అమ్ముబడును.

1 పౌన్ 1 కి అమ్మకపు ధర	...	...	రూ 9-11-9
అమ్మకపుపన్ను	...	...	రూ 0- 1-8
పౌను 1 కి మొత్తము ధర	...	...	రూ 9-13-5

ప్రావిన్షియల్ టెక్స్టయిల్ కమిషనరుగారుగాని, టెక్స్టయిల్ కంట్రోల్ ఆఫీసర్లుగాని యిచ్చిన పర్మిట్లులో అలిజరైన్ రంగులు కొనవచ్చునని స్పష్టముగా తెలుపబడిన పర్మిట్లుగలవారికి మాత్రమే అలిజరైన్ రంగులు అమ్ముబడును. 1 వ తరగతి పర్మిట్లుగలవారికి నెలకు 10 పౌనులు మించకుండ, 2 వ తరగతి పర్మిట్లుగలవారికి నెలకు 5 పౌనులు మించకుండగను యిమ్మబడును. 2 వ తరగతి పర్మిట్లుగలవారికి మాత్రము వారి పర్మిట్లలో నిర్ణయింపబడిన పరిమితి మించకుండ యిమ్మబడును.

అమ్మకమునకై నిర్ణయింపబడిన రంగులన్నియు, ఆయాస్థలములకు పంపబడియున్నవి. రంగుపనివారు ఆయా విక్రయశాలల మేనేజరులగద్దకుపోయి తమకు కావలసిన రంగులను కొనుగొనవచ్చును.

(సం) ఏ. డి. బాలసుందరమొదలియార్,
బిజినెస్ మేనేజరు, 24-9-46.

ది మద్రాసు హాండ్‌లూమ్ వీవర్స్ ప్రొవిన్షియల్ కో ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్,
నెం. 6-ఏ, వుడ్స్‌రోడ్, మౌంట్‌రోడ్, మద్రాసు.



టెండరు నోటీసు

కర్నూలు జిల్లా బోర్డు ఎలిమెంటరీ స్కూళ్లకొరకు కుర్చీలు, బెంచీలు, నల్లబల్లలు, నేల పలకలు సప్లయి చేయుటకు టెండర్లు పిలువడమైనది. మిగత వివరములు టెండరుదార్లు కర్నూలు జిల్లా బోర్డు విద్యాశాఖాధికారి వల్ల కనుగొనవచ్చును. సీలు టెండర్లు 15-10-46 తేది సాయంత్రము 3 గంటలవరకు తీసికోబడును. ప్రతి టెండరు వెంట రూ 50/-ల డిపాజిటు పంపవలెను.

(సం) బి. పి. శేషారెడ్డి,
26-9-46. ప్రెసిడెంటు,
కర్నూలు జిల్లాబోర్డు ఆఫీసు.

నోటీసు

పశ్చిమగోదావరిజిల్లా నరసాపురం తాలూకా ఆచంట సబు డిలో చేరిన కొడమంచిలి గ్రామంతాలూకు R. S. నెం 392/1 రు యు 1-84 ట్లు R. S. నెం. 391/8 రు యు 0-39 ట్లు, R. S. నెం 183రు యు 4-80 ట్లలో దక్షిణం యు 1-0 ట్లు R. S. నెం 440/4 రు యు 0-98 ట్లు పెదపల్లంగ్రామం తాలూకు R S. నెం99/1రు యు 2-07 ట్లున్నూ నాకు హక్కు భుక్తములు గల పల్లపుభూములై యున్నవి. నన్ను మభ్యపెట్టిన్నీ, మోసపుచ్చిన్నీ, కొడమంచిలి కాపురస్తుడు గోపరాజు సూర్యనారాయణమూర్తి ది 9-9-1946 తేదీని నాపల్ల దానదస్తావేజు వ్రాయించుకొన్నాడు. సదరు దస్తావేజు రద్దుచేయుచూ ది 15-9-1946 తేదీని రద్దు దస్తావేజువ్రాసి రిజిస్టరు చేసినాను. సదరు ఆస్తులు నా స్వాధీనమాక్రమ భుక్తములలో యున్నవి. గోపరాజు సూర్యనారాయణమూర్తికి సదరు ఆస్తుల యందు యెట్టి హక్కులుగాని భుక్తముగాని లేదు. ఆయన సదరు ఆస్తులు యెవరికి అన్యాక్రాంతము చేసినప్పటిన్నీ సదరు Alienees కు యెట్టి హక్కులు కలుగవని యిందుమూలముగా అందరికి తెలియజేయడమైనది.

బొల్లాప్రగడ మంగమ్మనిశానీ,
కొడమంచిలి, ది 21-9-1946.

మీకు గత 40 ఏండ్లనుండి సేవ చేయుచున్నది

M.F-18

నేషనల్
ఇన్షూరెన్సు కంపెనీ లిమిటెడ్
7, కౌన్సిల్ హౌస్ స్ట్రీటు, కలకత్తా.
మదరాసు బ్రాంచి: నేషనల్ ఇన్షూరెన్సు బిల్డింగు, 362, చైనా బజారురోడ్డు, ఎస్ప్లనేడ్ సబ్ ఆఫీసులు: బెంగుళూరు మరియు మధురై.

ప్రముఖాంధ్ర ఫిలిం డైరెక్టరు రామబ్రహ్మం మరణం

చెన్నపట్నం, అక్టోబర్ 1: నాటక కళా విమర్శకుడుగా, సారస్వతాభిమానిగా, పత్రికా సంపాదకుడుగా, ఫిలిం డైరెక్టరుగా ప్రసిద్ధిపొందిన గూడవల్లి రామబ్రహ్మంగారు తేనాంపేటలో వోస్ రోడ్డులోని వారి వసతి గృహంలో గత రాత్రి 8-30 గంటలకు పరమపదించారు.

శ్రీ రామబ్రహ్మంగారి నిర్యాణవార్త తెల్లవారేసరికి నగరమంతటా వ్యాపించింది. అది తెలియడంతోడనే ఆంధ్రపత్రికల సంపాదకులూ, ఫిలిం జర్నలిస్టులూ, ఫిలిం ప్రొడ్యూసర్లు, డైరెక్టర్లూ, టెక్నీషియన్లూ, నటీనటులూ, వారి యింటికివెళ్లి రామబ్రహ్మంగారి భౌతికదేహాన్ని ఆఖరు సారిచూసి, అయినవారిని పరామర్శ చేశారు.

శ్రీ రామబ్రహ్మంగారి శవాన్ని ఊరేగింపుతో స్మశాన వాటికకు తీసికొనపోవడానికీ, ఈ ఊరేగింపునూ అంత్యక్రియలనూ ఫిల్ము తీయడానికి ఏర్పాట్లు జరిగాయి.

రామబ్రహ్మంగారి 'జీవయాత్ర'

[శ్రీ శ్రీనివాసశిరోమణి]

మిత్రుడు గూడవల్లి రామబ్రహ్మము ఈ రోజు సూర్యోదయాత్పూర్వము దివంగతుడు అయినాడు. ఏడాది సంవత్సరాలు అయినా నిండినవో లేదో సర్తుచాలదు.

అయితే నూరు సంవత్సరాల అనుభవము పాతిక సంవత్సరాలకే నా మిత్రుడు రామబ్రహ్మము సంపాదించినాడు. కిందటి పాదశతాబ్దమూ ఆయన జీవితము అంతా రణరంగములో సేనానాయకుడి విధాన చెల్లిపోయింది. శ్రీమంతుడుగా పుట్టినాడు. ఇంటర్ మీడియటు వరకున్నూ ఇంగ్లీషు చదువుకొన్నాడు.

పుట్టుక పుట్టు ధాన్యము పండించిన కమ్మకుటుంబములో పుట్టి వర్తకములో దిగి నష్టపడిపోయిన తరువాత మదరాసు చేరి కలము పట్టినాడు. సమదర్శిని పత్రికలో సహాయ సంపాదకుడుగా ఆయన మదరాసు జీవితము ఆరంభము అయినది. అందరున్నూ వదిలిపెట్టినప్రజామిత్రపత్రిక ఆయన పాలబడ్డది. అందుకు ఆయన తిరిగి బెజవాడ చేరినాడు. నిర్వహించ వచ్చిన పనిలో కృతకృత్యుడు అయినాడు. తిరిగి మదరాసు ప్రజామిత్రతో చేరినాడు. ఇది 1935 వ సంవత్సరము నాటి స్థితి. అంతటితో ఆయనకు తృప్తిలేక పోయింది.

అనేక తందలమంది అనేక వేలమంది నిత్యోత్సవముతో తెలుగువారు జీవించవలెననే కాంక్ష ఆయనలో బయలుదేరింది. ఆయన నిత్య సంతోషి. అంతేకాదు. అవిరతోత్సాహి, ఆశాభంగములు ఆయనను అడ్డలేవు. ఆయనది అకుంఠిత ధైర్యము. "ఏపనికయినా డబ్బుకాదు కావలసింది: చాకచక్యము, ఎంతమంది మనుష్యులను - అందులో ఎన్నెన్ని విభిన్న ప్రకృతులను ఒకచోట చేర్చగలము అనేదే కావలసింది" అని రామబ్రహ్మము కబుర్లుగా చెపుతున్న రోజులలో పెద్దివాడు అని నవ్వినవారిలో నేనూ ఒకణ్ణి.

చూస్తూ ఉండగానే ఆంధ్రటాకీసు అని తన పత్రికలో అడ్వర్టయిజుమెంటు వేసినాడు. ఇట్లా గుడివాడ పోయివచ్చి సరస్వతి టాకీస్ లిమిటెడ్ అన్నాడు. అట్లా బెజవాడ పోయివచ్చి ద్రౌపది వస్త్రాపహరణము తీయడానికి కొల్హాపూరు స్టుడియోకు పోతున్నాము అన్నాడు.

ఫిలిం తయారయింది. అంతవరకూ తెలుగు దేశములో అనూచానముగా వస్తూ ఉన్న ఫిలిం వ్యాపారము అపహాస్యాస్పదుడు అని రామబ్రహ్మము మొదలు పెట్టినాడు. కొత్త పంథా తొక్కవలసిందే నన్నాడు. మామూలు మతలబి మారుస్తాము అని రామబ్రహ్మము నిశ్చయించే సరికి భాగస్వాములు భయభ్రాంతులు అయినారు.

అంతవరకున్నూ తెలుగుదేశపు ఫిలిం వ్యాపారము మార్వాడీల చేతులలో ఉంది. వారు తెలుగుఫిలిమునుతీసుకొనిరాగా రాయలు బెజవాడలో విడుదలచేసేవారు. ఆ ఫిలిం ఎట్లాపోతోంది ఒకవారంరోజులు చూచుకొని ఆతరువాత వారములో అటు ఆ మూల విశాఖపట్నములోనో ఇటు ఈ మూల మద్రాసులోనో విడుదలచేసేవారు. ఆతరువాత అనగా మూడోవారములో దత్తమండలాలలోనూ నాల్గోవారములో బెంగళూరులోనూ అయిదోవారములో సికందరాబాద్‌లోనూ విడుదలచేసేవారు. అవసరముకోసము మరొక్కకాపినిమాత్రము అట్టిపెట్టుకొనేవారు. ఈ వ్యాపారము పంథా రామబ్రహ్మము ఎత్తివేసినాడు. పన్నెండు తెలుగు కేంద్రాలలోనూ ఏకకాలములో తెలుగు ఫిలిమును విడుదల చేయవలెనని నిశ్చయించి ఎవరేమిచెప్పినా వినకుండా విడుదల చేసినాడు. నాల్గు వారాలు అయ్యేసరికి పెట్టిన పెట్టుబడి ఎత్తిపోయింది. ఈ నాటికిన్నీ తెలుగువారూ అరవవాండ్లూ ఆయన వ్యాపార పద్ధతినే అనుసరిస్తున్నారు.

వ్యాపారానికి కొత్త వరవడిపెట్టి అందులో నుంచి తప్పుకొని రామబ్రహ్మము ప్రొడ్యూసరు అయిపోర్చున్నాడు. అంటే సృష్టిక్రమము తన చేతులోనూ నిర్వహణక్రమము అంతా మరొకరికిన్నీ ఒప్పగించివేసినాడు. ఆయన సంకల్పించేవాడు. ఆ సంకల్పము సిద్ధి పొందేది. ఆదిడబ్బు ఉండికాదు. ఆది ఆయన చాకచక్యము.

ఒక విధముగా ఆలోచించి చూస్తే రామబ్రహ్మము ముక్త సంసారుడు. ఒక మహా విరాగి. ఆయన వితరణ విచిత్రము అయింది. ఉచితమనితోస్తే ఒకరు అడగవలసిన పనే లేదు. స్వయముగా వెళ్లి దానముచేసి వచ్చేవాడు.

మహోజ్వలముగా పల్నాటి యుద్ధము తీయడానికి పూనుకొన్నాడు. పాపము పక్షవాతము వచ్చింది. నయముకాకపోతుందా అనుకొన్నాము. కాని నేటితో నూరేండ్లూ రామబ్రహ్మానికి నిండిపోయినవి.

ఉత్తర విశాఖ కరువు

శ్రీ తెన్నేటి విశ్వనాథంగారి అభిప్రాయం

చెన్నపురి, అక్టోబరు 1: "వర్షాలులేక, నేలబీటలుతీసి, పొలాలు చెడిపోయి, ఇప్పుడుఉన్న కరువును మరింత మిక్కుటంచేసేట్టుగా కనిపిస్తోంది. ఎక్కడ విన్నా మొర తప్ప మరేమీలేదు. ఇదివరకే మేలొక్కని ప్రభుత్వం వంశధారకు ప్రాజెక్టు కట్టిఉంటే ఇట్టి దుస్థితి వచ్చేదికాదు. వంశధార ప్రాజెక్టు నిర్మాణంతోనే ఈ కరువు నివారణయై లక్ష ఎకరాలు సాగు చెయ్యవచ్చు' అని శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు విశాఖజిల్లా పర్యటనానంతరం ఆంధ్రపత్రిక ప్రతినిధితో చెప్పారు. విశ్వనాథంగారు ప్రాజెక్టు ప్రదేశాన్ని, నిర్మాణస్థలాన్ని పరిశీలించివచ్చారు. ఇన్‌స్పెక్షనేమను సిబ్బంది మున్నగువాటి మంజూరుకు పబ్లికువర్క్సు మంత్రికి ఒక నోటును పంపించినున్నారు.

శ్రీ విశ్వనాథంగారు గ్రామ సంఘాల తగవులను సర్దుబాటు చెయ్యటానికి విశాఖ జిల్లాలో మూడురోజులు పర్యటనంచేశారు. వీరు వెళ్లిన ప్రతిచోట తగవు సర్దుబాటుకు ఏర్పాటు చేశారు. మంత్రివర్గ విధానాన్ని సమర్థిస్తూ హర్షిస్తూ నూరికి సన్మానపత్రాలర్పించారు. బియ్యం ధర ప్రక్కరాష్ట్రాలకంటె ఎక్కువగాఉన్నదనీ, నూలు పద పథ్నాల్గు మైళ్లు వెళ్లి తెచ్చుకున్నా మూడురోజులు నుంచి చాలటం లేదనీ వస్తువుల ధరల నిలబాటు చేయించాలనీ ప్రజలు విన్నవించారు. ప్రభుత్వంవారికి విన్నవిస్తానని విశ్వనాథంగారు వారికి చెప్పారు.

27 వ తేదీన ఎలమంచిలిలో ఉపాధ్యాయ పరిషత్తులో ప్రసంగించి సాయంత్రం అనకాపల్లి చోడవరం బహిరంగ సభల్లో ప్రసంగించారు. ఆనాడే పెందుర్తిలో ఖద్దరు నిర్మాణ కేంద్రాన్ని ప్రారంభించారు. తర్వాత శారదా ప్రాజెక్టు నిర్మాణస్థలాన్ని పరిశీలించారు. ప్రాజెక్టులు నిర్మాణమై ఎక్కడ ప్రజ అక్కడ తిండిని ఉత్పత్తి చేసుకుంటే తప్ప కరువు సమస్య తీరేదికాదని విశ్వనాథంగారు అన్నారు. శ్రీ విశ్వనాథంగారు 29 వ తేదీ మద్రాసు వచ్చారు. అక్టోబరు 1 వ తేదీన బయలుదేరి మలబారు పర్యటనకు వెళుతున్నారు.

ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు సంఘ సమావేశం

20 తేదీకి వాయిదా

బెజవాడ, సెప్టెంబరు 30: "ఇక్కడ అక్టోబరు 7 తే జరుప నిర్ణయించిన ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు సంఘసమావేశమును, అధ్యక్షుడు రంగాగారితో సంప్రతించి, 20 తేదికి వాయిదా వేయడమైనది" అని రాష్ట్ర కాంగ్రెసు కార్యదర్శి ఓబులరెడ్డిగారు ప్రకటిస్తున్నారు. సమావేశం ఎన్నిగంటకు జరిగేది త్వరలోనే ప్రకటించబడుతుంది: కాంగ్రెసు అధ్యక్షుని ఎన్నిక సందర్భంలో వోటుచేయడానికి సభ్యులందరూ, ఎలాగూ 20 తే రావలసియున్నది. కాబట్టి, సమావేశం ఆ తేదీకి వాయిదా వేయడమైనదని కార్యదర్శి తెలియజేస్తున్నాడు.

ఒరిస్సా ఆంధ్రుల అగచాట్లు

కోరాపుట్టి, గంజాం ఆంధ్ర రాష్ట్రంలో చేర్చాలి

మదరాసు, అక్టోబరు 1: చన్నపురి ఆంధ్రమహాసభవారి యా జమాన్యమున నిన్నసాయంకాలం జరిగిన బహిరంగ సభకు శ్రీ భాగవతుల లక్ష్మీనారాయణగారు అధ్యక్షత వహించిరి. శ్రీ పాదవెంకటేశ్వర్లుగారు, విశాలాంధ్రవాణి అర్గనైజరు, ఒరిస్సాలోను ముఖ్యంగా కొరాపుట్టి గంజాం జిల్లాలలోనున్న 10 లక్షల ఆంధ్రులు, ఒరిస్సా ప్రభుత్వం క్రింద పడుచున్నకష్టాలు సవివరంగా తెలిపిరి. ఉత్కళులు 1932 నుండి తీవ్రకృషిచేసి, పల్లాకిమిడి జమీందారుకృషివలన ప్రత్యేక రాష్ట్రం సంపాదించగల్గిరి. అప్పటినుండి ఒరిస్సాలో అనవసరంగా అన్యాయముగా కలపబడిన ఆంధ్రప్రాంతములందు తెలుగు భాష చంపేసి, ఒరిస్సా ఓడ్రులకే అనేవాడం బయలుదేరదీసి ఆంధ్రులను తరిమివేయాలని చూస్తున్నారు. డా॥ పట్టాభి వంటివారిని బరంపురం చేరేసరికి కర్రలు రాళ్లతో కొట్టి చావమిగిల్చిరి. అట్టి అన్యాయాలు జరుగుచున్నా కాంగ్రెసు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసుకున్నా లాభంలేకపోయింది. కాంగ్రెసు హైకమాండువారికి ఆంధ్రులంటే ఆమాత్రం గానేయుండు. కాంగ్రెసు మంత్రివర్గం ఏర్పడినాక ఒరిస్సా ఆంధ్రుల కష్టాలు మరీ యెక్కువయినాయి. ఆంధ్రులు ఐకమత్యంలేక స్వరాష్ట్రం సంపాదించుకోలేకుండాయున్నారు. ఒరిస్సాలోనున్న సోదరాంధ్రుల యిబ్బందులేనా తీర్చుటకు తోడ్పడాలి. జమీందారు మహారాజావారు ఆంధ్రులకు సహాయం చేస్తున్నారనే కారణంతో ఓడ్రులు వారిపై ప్రతికూలాందోళన చేయుచున్నారు. ఇపుడు పల్లాకిమిడి, జయపురం మహారాజులిద్దరు తిరిగి చన్నరాష్ట్రంలో చేరుటకు విముఖులు కానేరరు. రాజ్యాంగ పరిషత్తు యేర్పడనున్నది. ఈ సమయమున, ఆంధ్రులు స్వరాష్ట్రసంపాదనకు తగుకృషి చేసి, తిరిగి గంజాం, కోరాపుట్టి జిల్లాలు 18000 చ. మైళ్లు తమ రాజ్యంలో చేర్చుకొనే యేర్పాటు చేయాలని శ్రీ వెంకటేశ్వరరావుగారు కోరిరి.

అధ్యక్షులు ప్రసంగించుచు, ఆంధ్రులు రాష్ట్రంకొరకు పాటుబడుటకును, కొరాపుట్టి గంజాం జిల్లాలు తిరిగి చేర్చుకొనుటకును ప్రయత్నించుటకును యిదియే మంచిసమయమని, అందుకు తగిన కృషి ఆంధ్రులంతా చేయాలని సూచించుచు ఎల్లపుడుఆంధ్రులను ఆంధ్రరాష్ట్రం మేలే కావాలి అని కూచోకుండా యావద్భారత స్వాతంత్ర్యం గమ్యస్థానంగా నుండుకొని పనిచేయాలనిరి.

ఎన్. వి. రంగాచారిగారు, శ్రీపాద వెంకటేశ్వర్లువంటివారు ప్రతిజిల్లా వెళ్లి ప్రచారంచేయుటేగాక, కాంగ్రెసు మంత్రివర్గాలలోనే యిట్టి అన్యాయాలు జరుగుచున్నాయి గాంధిమహాత్ముని వద్దకు న్యాయబారం వెళ్లి చెప్పాలని సూచించిరి. కొరాపుట్టి గంజాంజిల్లాలలో ఆంధ్రులను కష్టనష్టముల పాల్చేయుచున్న ఒరిస్సా ప్రభుత్వ చర్యల నిరసించుచు, రాజ్యాంగ పరిషత్సభ భాషాప్రయుక్త రాష్ట్ర విభజనచేయునపుడు ఆరెండుజిల్లాలను ఆంధ్ర రాష్ట్రమున చేర్చవలెనని కోరుచు ఏకగ్రీవంగా తీర్మానించబడెను.

తిరుపతి దేవస్థానం కమిటి

తిరుపతి, సెప్టెంబరు 22: తిరుమల తిరుపతి దేవస్థానం కమిటీ సమావేశము నిన్నటిదినం సర్ గోపతి నారాయణస్వామి శెట్టిగారి అధ్యక్షతన జరిగినది. కేంద్ర శాసనసభ సభ్యుడు శ్రీ యం. అనంతశయనం అయ్యంగార్ సలహా ప్రకారం తిరుపతి శ్రీ వెంకటేశ్వరప్రాచ్యకళాశాలలో హిందీ విద్వాన్ తరగతులు ప్రారంభించవలయునని తీర్మానించిరి. ప్రస్తుతం ఇక్కడ తెలుగు, అరవం, సంస్కృతం యీ మూడు భాషలలోనే విద్వాన్ తరగతులు జరుగుతున్నవి.

తిరుపతి శ్రీ వెంకటేశ్వరకళాశాలలో రాబోవు విద్యాసంవత్సరమునుండి, అన్ని శాస్త్రములలోను బి. యస్. సి. శాఖ ప్రారంభించాలనియు, యీ సందర్భములో విశ్వవిద్యాలయం వారితో జరుపవలసిన పనులకు కమిషనర్‌గారికి అధికారములు ఇవ్వబడినవి.

ఆంధ్ర రాష్ట్ర తృతీయ వ్యాయామ పోటీలు

యువకులకు వ్యాయామరంగంలో అభివృద్ధి చేయుటకు డి. రాజగోపాల్‌గారు నెల్లూరు నగరంలో "హనుమాన్ యోగ వ్యాయామ కళాశాలను స్థాపించి యువతీయువకులకు శిక్షణ లిచ్చుచున్నారు. యీ కళాశాల తృతీయ వార్షికోత్సవమును పురస్కరించుకొని ఆంధ్రరాష్ట్ర తృతీయ వ్యాయామపోటీలు నవంబరు మొదటివారములో మచిలీపట్నములో ప్రముఖుల సమక్షమున జరుపు నిశ్చయించినారు.

చేనేత వస్త్రాల కంట్రోలు

వర్తకులు ప్రభుత్వ ఉత్తర్వును విమర్శించుట

మదరాసు, అక్టోబర్ 1: చన్నరాష్ట్ర చేనేత వస్త్రవ్యాపారస్థుల సభ సి. అర్. శ్రీనివాసగారి అధ్యక్షతన 30 తే గోఖలేహాలులో జరిగెను. టి. టి. కృష్ణమాచారిగారు ప్రారంభోపన్యాసమునందు టోకు వ్యాపారస్తుడు చిల్లర వ్యాపారస్తుడు వేరువేరుగ నుంటేగాని వ్యాపారం బాగా కొనసాగదనియు, టోకు వ్యాపారస్తుని తొలగించగలమనుకొనుట పొరబాటనియు, ప్రస్తుత పరిస్థితులలో వారిని తొలగించరాదనియు చెప్పిరి. సి. రాజగోపాలాచారిగారు సూచించినట్లు స్వేచ్ఛా వ్యాపారానికి అవకాశమిచ్చుటకు వీలులేదు. పోటీపై వ్యాపారం సాగనిచ్చినచో లాభాల ఆశపెరిగి సహింపరాని దుస్థితి ఏర్పడును.

"గత మూడేండ్లలో బట్టల కంట్రోలు విధానమునందు రాష్ట్ర ప్రభుత్వంవారు గాని, కేంద్ర ప్రభుత్వంవారు గాని ఏమీ తెలివి తేటలు చూపలేదు. టోకు వ్యాపారస్తులను తొలగించి ప్రభుత్వంవారే ఆస్థానం తీసుకొని ప్రయత్నించుట ప్రమాదకరం" అని చెప్పిరి.

అధ్యక్షులు ఉపన్యసించుచు, 6 సంవత్సరాల యుద్ధఫలితంగా కంట్రోలుపద్ధతి వచ్చిందనియు, సాధారణంగా వ్యాపారానుభవం గలవారి సలహా తీసుకొని కంట్రోలు అమలుజరిపితే బాగుండేది, అట్లా జరుగనందున చిక్కులేర్పడుచున్న పనిరి. వర్తకులంతా స్వయముయిన వ్యాపారంచేసి కలిసికట్టుగ నుండాలనిరి.

మరికొందరు ప్రసంగించిన పిమ్మట, టోకు వ్యాపారస్థుల సంఖ్య హెచ్చువేయాలని, వస్తువిక్రయంపన్ను చిట్టచివరకు సరకు స్వంత ఉపయోగానికి కొనువారివద్దనే వసూలు చేయాలని కోరుచు తీర్మానించబడెను. రాజగోపాలాచారిగారు లైసెన్సులు ఎత్తివేయాలని చేసిన సూచన బలపరచుచు తీర్మానించబడెను.

శివశంకరుగారు, అసిస్టెంటు కమిషనరు నూలు సప్లయి చాలక, రవాణాసౌకర్యాలు లేక, మగ్గాలు యెక్కువయినందున యీ కంట్రోలు పద్ధతి, యిబ్బందులు కలుగుచున్నవని చెప్పిరి. వందనము అర్పించుటతో సభ ముగిసెను.

కార్పొరేషను నౌకర్ల కోర్కెలు

కమిషనరుకు నగరకౌన్సిలు సూచన

మదరాసు, అక్టోబరు 1: మదరాసు కార్పొరేషను సాధారణసభ నిన్నసాయంత్రం డిప్యుటీ మేయరు శ్రీ పత్రసాల వెంకట్రామయ్యగారి అధ్యక్షతను జరిగిన పుడు కార్పొరేషను కార్మికుల కోర్కెలు సంతృప్తిపరచు విషయమై కమిషనరు చేసిన సిఫార్సులను సభవారు ఆలోచించి కొంత చర్చజరిగినమీదట అస్సరకౌల పనివారికి జరిగిన సమాధానం సభవారు ఒప్పుకొనుచున్నారు. కార్పొరేషను కమిషనరు పనివారిలో ఎట్టి వ్యత్యాసములు పాటించకుండా బట్టలు సప్లయి విషయంలో అందరికీ ఒకే విధముగా సహాయ్యం యివ్వాలి."

పై తీర్మానం ఆమోదింపబడినమీదట సభ ముగిసెను.

శ్రీ డి. కే. కణ్ణప్పర్‌గారు తీర్మానాలను బలపరచారు. కొంత చర్చ జరిగిన మీదట కృష్ణయ్యగారు తన తీర్మానాన్ని ఉపసంహరించుకున్నారు

తరువాత శ్రీ టి. వెంగయ్యనాయుడుగారు యీక్రిందితీర్మానం ప్రతిపాదించగా కార్పొరేషను సభవారు దానిని ఆమోదించినారు.

"కమిషనరు పమ్మెదార్లతో జరిగిన సమాధానాల ఫలితాలు ముందుగా సభవారికి తెలిపి వారి అభిప్రాయం అడిగి యుండడం భాగ్యమని సభవారు అభిప్రాయపడుచున్నప్పటికి కార్మికుల అవసరములను ఆలోచించి కమిషనరుకు పనివారికిజరిగిన సమాధానం సభవారు ఒప్పుకొనుచున్నారు. కార్పొరేషను కమిషనరు పనివారిలో ఎట్టి వ్యత్యాసములు పాటించకుండా బట్టలు సప్లయి విషయంలో అందరికీ ఒకే విధముగా సహాయ్యం యివ్వాలి."

పై తీర్మానం ఆమోదింపబడినమీదట సభ ముగిసెను.

వచ్చుచున్నది త్వరలో వచ్చుచున్నది
తేది నిరీక్షించుడు!
కామినీ కుమార్ సిన్హా & పార్టీ
మణిపురి, కథకళి, కంజన్, భరతనాట్యప్రవీణులు
'సారథి'

మహా చందనాది తైలము,
తలనొప్పి, శిరశ్శూల, కండ్లఎరుపు పోగొట్టి మెదడకు చల్లదనము నిచ్చును
శ్రీకృష్ణ ఆయుర్వేద ఫార్మసీ
హెడ్డాఫీసు: ఏలూరు.

ఇంతకంటె మేలైనవి మీరు కొనలేరు.
SONGSTER GRAMOPHONE NEEDLES
కాండు చింద అందుచూడుడు
Made by J. STEAD & Co. Ltd. SHEFFIELD ENGLAND

GOVERNMENT OF INDIA

DISPOSALS

TEXTILE, CLOTHING, TENTAGE, LEATHER, PARACHUTES AND ANCILLARY EQUIPMENT

(SECTION TX OF 2nd CATALOGUE)

Following types of stores are available for sale:

Clothing (serviceable made-up garments): Cotton and Woollen outer and inner; Hosiery and knitted wear; Gloves and Mittens; Headwear; Apparel accessories; Proofed Clothing, antigas and rubberised; etc.

Textile Materials of cotton, wool and silk: Cotton waste yarn and thread; Cotton broad and narrow woven; Cotton knit; Woollen waste yarn and thread; Woollen broad and narrow woven; Woollen knit; Woollen felt; Silk waste yarn and thread; Narrow and broad woven silk; etc.

Textile Materials and manufacture of jute, sisal, ramie, coir, and other fibres: Woven fabrics; Manufactured gunny bags and sandbags; Proofed fabrics; etc.

Cordage and Twine: Cotton, Silk and Jute cordage and twine; etc.

Garniture: Metal and non-metal buttons and badges; Braids; buckles and slides; etc.

Heavy Textile articles: Woollen and cotton carpets and rugs; Fibre; Floor coverings (Mattings); Household linen; Blankets; Web equipment; etc.

Footwear: Boots and shoes; Chaplies and slippers; Gym. shoes; Galoshes; Rubber footwear; cutstocks including soles, heels, tip fillings, etc.; Grindery items including nails, heels and toe tips; etc.

Harness, saddlery and leather equipment: Harness and saddlery (horse, mule and other types) and accessories; etc.

Other leather goods: Belting.

Leather: Buff and cow leather; Sheepskins; Goatskins; Vegetable Tanning materials; etc.

Tentage and connected stores: Tent and tent components; Tent pins and poles; etc.

Parachutes and fittings: Man-dropping, equipment-dropping and supply-dropping equipment; parachutes; parachute fittings; etc.

Full details giving description and condition of stores, quantity, location, etc. and the method of tendering are contained in Section TX of the Second Catalogue which is available at Rs. 2 from the addresses given below:

A. Regional Commissioners, Directorate General of Disposals at

Bombay
Mercantile Chambers, Graham Road, Ballard Estate.

Calcutta
6, Esplanade East.

Lahore
G. P. O. Square, The Mall.

Cawnpore
15/159, Civil Lines.

B. Dy. Regional Commissioners, Directorate General of Disposals at

Karachi
Variawa Building, McLeod Road.

Madras
United India Life Building, Esplanade

C. All important Chambers of Commerce and Trade Associations.

Mail orders for the catalogue must be accompanied by Money Order or Indian Postal Order.

NOTE: Watch for further announcement regarding Section TX of Third Catalogue which will contain a further list of stores available for disposal.

ISSUED BY
THE DIRECTORATE GENERAL OF DISPOSALS, DEPARTMENT OF INDUSTRIES AND SUPPLIES, NEW DELHI

AC 126

గాంధినాయకత్వం

(3 వ పేజీ తరువాయి)

కలిగించుతూ వున్న పరిశ్రమలు చాకగా తయారవుతూ ఉన్న యంత్రసస్తువుల పోటీతాకిడికి నిట్టులోలేక అంతరించిపోయినవి. ఇలాంటి పరిశ్రమలలో ప్రధానమైనది వస్త్ర పరిశ్రమ. ప్రాచీనకాలంలో ప్రతి పల్లెలోనూ ఈపరిశ్రమ వర్ధిల్లినది, నేటిట్టి పల్లెలు మిల్లు వస్త్రాలతో నిండిపోయినవి. గాంధీజీ దృష్టి ఈదుస్థితిపైబడినది. వెంటనే ఈజీర్ణ పరిశ్రమ నుద్ధరించడానికి బద్ధకంకట్టాడేనాడు. దారిద్ర్యం నుండి బయటపడాలి అంటే రైతులు వస్త్రాలను గాక స్వయంగా తయారు చేసుకున్న వస్త్రాలనే వినియోగించుకోవాలని ప్రచారంచేశారు. వస్త్రనివసనంలో స్వావలంబనమే ఇతర సామాన్య విషయాలలోనూ వాస్తవమని వెల్లడించారు. వెంటనే గ్రామ పరిశ్రమోద్ధరణకు ప్రత్యేక సంఘముల నేర్పాటు చేసారు.

తమ కవసరమైన సమస్త వస్తువులను తామే తయారుచేసుకోగలం అనే ఆత్మ విశ్వాసాన్ని కలిగించారు. ప్రజలలో నాస్యైశ్వర్యం కలిగింది. తమ కాధారమైనట్టి పరిశ్రమల పతనముతో వారు విశ్వాసాన్ని కోల్పోయినారు. నిస్పృహ నిర్వ్యాపారత వ్యాపించింది. వీటిని తొలగించి తిరిగి వారిలో విశ్వాసం కలిగించడానికి గ్రామ పరిశ్రమల పునరుద్ధరణంటే అన్యమార్గం ఏమున్నది? కనుకనే గాంధిజీ ఉపక్రమించిన ఈ ఉద్యమం ఆర్థిక బానిసత్వంనుండి విముక్తిపొందుటకే గాకపోయిన విశ్వాసాన్ని తిరిగి పొందుటకుకూడా దోహదం చేసింది. అలాంటి విశ్వాసం స్వాతంత్ర్య సంపాదనకేగాక, సంపాదనానంతరం సంరక్షణకూ ఆవశ్యకం.

అంతేనా? కాదు. శ్రమికుడు ఒకరి యాజమాన్యంక్రింద ఉండ నవసరంలేదు. తనకు తానే రాజు, తానే మంత్రి 'స్వయంరాజు, స్వయంమంత్రి' అనిధంగా అతడు సంపూర్ణ వాస్తవమైన స్వాతంత్ర్యాన్ని పొందుతాడు.

ఈ విషయాన్ని కొంచెం వివరంగా చెప్తాను. ప్రజాబాహుళ్యం 'లేమి' అనేది ఎరుగకుండా ఉండాలి అంటే ఉత్పత్తి బాగా అధికం చేయాలి. అధికోత్పత్తిని సాధించడానికి అనేకమంది అనేకమార్గాలను అనుసరిస్తున్నారు. రస్యాలో మాదిరిగా భారీయంత్రాలయాలను స్థాపించి ఈ లక్ష్యాన్ని సాధింపవచ్చును. కాని ఇలాటి పద్ధతిలో జరిగేదేమిటి? అంటే అధికారం కేంద్రీకృతంఅవుతుంది. ప్రపంచవ్యాప్త పద్ధతిని ఉత్పత్తి ఆరంభించినందువల్ల జరిగేదేమిటి? అంటే, యావత్తు అధికారమూ, శక్తిసమర్థులైనవారి చేతుల్లో ఉండిపోతుంది. అధికారం అల్పసంఖ్యాకుల వాస్తగతమైపోతుంది. పనివాడు ఈ మహాయంత్రంలో ఒక సీలగా తయారవుతాడు. యజమానుల సంఘటితశక్తిముందు ఇతడు ఎందుకూ కొరగానివాడవుతాడు. ఆపరిస్థితుల్లో సామాన్య మానవుడు 'లేమి' ఎరుగక కాలం గడుపవచ్చు. తనకు కావాల్సిన సరుకునంతా అతడు పొందవచ్చును. కాని సాధారణ స్వాతంత్ర్యాన్ని, తన ఇష్టప్రకారం ఏపనినైనా చేసుకోడానికి గల స్వాతంత్ర్యాన్ని కోల్పోతాడు. ఉత్పత్తి సాధనాలపై అతనికట్టి అధికారం లేకపోవడమే ఇందుకు కారణం. మామూలు మనిషి తన జీవనభృతిని సంపాదించుకోవాలి అంటే పైవారి ఆజ్ఞలను పాటించాలి. వారు చెప్పినట్లు చేయాలి. అలా గాకపోతే తిండి కొరతను, కారాగారవాసమును, ఆఖరికి చావును కూడా అనుభవింపవలసివస్తుంది. ధిక్కరించి బ్రతకడానికి సాధ్యంకాదు.

ఇది అతిదారుణమైన నిరంకుశత్వం. కనుకనే గాంధిజీ లేమిని తొలగించాలనే యావలో ఆత్రంలో పెనంమీద నుంచి పొయిలో పడకుండా చూచుకోవాలని పదేపదే హెచ్చరిస్తున్నాడు. గ్రామ పరిశ్రమల ప్రోత్సహిస్తున్నాడు. గ్రామపరిశ్రమలు వృద్ధిఅయితే మానవుడు ఉత్పత్తి సాధనాలకు యజమాని అవుతాడు. తన ఇష్టప్రకారం తన అనుకూలప్రకారం పనిచేసుకోవచ్చును. అలాంటి వ్యక్తి, ఒక ధనవంతునివద్దనో, ప్రభుత్వం కిందనో కూలిపని చేసుకు జీవించేవాడికంటే స్వతంత్రుడు, జీతానికి పనిచేసేవాడు, వాడు పెద్ద ఐ. సి. యస్. ఆఫీసరేగాని బానిసే. తాను లోపల ఏమనుకుంటాడో దాన్ని బయటకు చెప్పలేడు. ఇతరులు విధించిన పనులనే అతను చేస్తూ ఉండాలి. తన యజమాని తానే వినప్పుడే మనిషి తన అభిప్రాయాలను నిర్భయంగా ప్రకటించగలడు. తనకు తోచినవిధంగా పనిచేసుకోగలడు. తన ఆర్థికావసరాలకు సంబంధించినంతవరకు ఇతరులపైన ఆధారపడ నవసరంలేనప్పుడు మనిషి నిజమైన స్వాతంత్ర్యాన్ని అనుభవింపగలడు. అతడొకరి నౌకరులో లేనప్పుడతను మానవుడుగ తలఎత్తుకు తిరగగలడు. తన ఆత్మ ఉపదేశించిన ప్రకారం తాను వ్యవహరించగలడు ఉత్పత్తి కేంద్రీకృతమైనంతే కాలం ఇది సాధ్యంకాదు.

అయితే మనస్సు అజ్ఞానాంధకారం నుంచి బయటపడి, హృదయం కృపనాలకు లోనుగాక, శరీరం వ్యాధిగ్రస్తంకాక ఉంటేనే మానవుడు స్వతంత్రంగా ఆలోచించి స్వతంత్రంగా పనిచేయగలడు. ప్రస్తుతం మన మధ్యనున్నట్టి విద్య ఇందుకు ఉపయోగపడనూలేదు. ప్రజాబాహుళ్యాన్ని చేరనూలేదు. పైగా చదువుకున్న వారికి స్వయం శక్తిలేకుండా పోయింది. ఇదంతా మారిపోవాలి అంటే, విద్యావిధానం పూర్తిగా మారిపోవాలని నుడిచారు గాంధిజీ, మానవునకు త్రివిధాభివృద్ధి కావాలన్నాడు. మనస్సు హృదయం, శరీరం అన్నీ వృద్ధికావాలన్నారు. అందుకు మూల విద్యావిధానాన్ని చూపించారు.

మానవుడు ఆర్థికాభావం, అజ్ఞానము వల్లనేగాక, సాంఘిక అసమానత్వంవల్ల కూడా బానిసగా ఉండిపోతున్నాడు. అస్పృశ్యత ఇట్టి అసమానత్వానికి ప్రత్యక్ష నిదర్శనం. ఇదే విధంగా స్త్రీలకూ కొన్ని అపచారాలు జరిగినవి. తాను అబలనని, తాను ఇతరులపై ఆధారపడి ఉండవలసిందేనని సంప్రదాయం స్త్రీలకు నూరిపోసింది. ఈ దురాచారాలు, అభివృద్ధి అవరోధాలు అలా ఉన్నంతకాలం అంటరానివారికీ, స్త్రీలకు స్వాతంత్ర్యం నిరర్థకం. ఈ అసమానత్వాలను రూపుమాపడానికి గాంధిజీ పూనుకున్నాడు. అందరికీ సమానావకాశాలు, హక్కులు ఉండాలన్నాడు. వాటిని సాధించడానికి గాంధిజీ దీక్షగా కృషిచేస్తున్నాడు.

ఈవిధంగా స్వాతంత్ర్యం అంటే మన కొక కొత్త అర్థాన్ని స్ఫురింపచేసినారు. స్వాతంత్ర్యంఅంటే కేవలం ఆర్థిక స్వాతంత్ర్యం కాదనీ, ఆర్థిక, సాంఘిక, నైతిక, విద్యావయిక స్వాతంత్ర్యం అనీ మనం తెలుసుకున్నాం.

గాంధిజీ 'క్విట్ ఇండియా' కార్యక్రమాన్ని పరిమితం చేయ ప్రయత్నించేవారు, క్రమంగా 'స్వాతంత్ర్యం' అంటే అన్నిరంగాల్లోనూ మానవుడు స్వతంత్రంగా ఉండాలి అనీ, అట్టి స్థితికి మానవుని తీసుకువచ్చిన గాని అది సంపూర్ణస్వాతంత్ర్యంగావని గాంధిజీ చేసిన నిర్వచనం ప్రాధాన్యాన్ని గ్రహింపలేకపోయినారని అనవలసివస్తుంది.

మానవునకు ఆత్మజ్ఞానాన్ని ప్రసాదింపగల స్వాతంత్ర్యంకోసమే గాంధిజీ భారతజాతికి నాయకత్వం వహించి పోరాటం సాగించుచూ ఉన్నారు.

గాంధీయే మీకు భీమా

కార్మికులకు క్రొవ్విడి లింగరాజుగారి హామీ

చెన్నపురి, అక్టోబరు 1: "కాంగ్రెసు ప్రభుత్వం కాలుకళ్లకూ కార్మిక కర్షకులకు మేలుచెయ్యడానికి కృషిచేస్తోంది. 200 ఏండ్లుగా ఉన్నలోట్లు 4 మాసాల్లో తీర్చివెయ్యటం ఎవ్వడి తరమూకాదు. కాంగ్రెసు ఏంచేస్తుం దనటానికి గాంధీ పేరే మీకు భీమా అని శ్రీ క్రొవ్విడి లింగరాజుగారు నిన్నసాయంత్రం కొవ్రాన్ స్మిత్ నగర మైదానంలో ఆంధ్రకాంగ్రెసు సంఘ ఆధ్వర్యాన జరిగిన గాంధీ జయంతి ఉత్సవాలకు అధ్యక్షత వహిస్తూ చెప్పారు.

డా॥ పి. తిరుపులరావుగారు కాంగ్రెసు ప్రభుత్వం ప్రారంభించిన మద్యనిషేధం వల్ల కలుగుతున్న లాభాలను చెప్పారు. రూపాయికి పావలా కార్మికులకు జీతం హెచ్చించా లేదా అన్న దృష్టితో గాకుండా మనకుఏమి మంచి జరిందు చూస్తే మద్యనిషేధంవల్ల ప్రభుత్వానికి వచ్చే 8 కోట్ల ధనం, ప్రజల్లో నే ఉండింది. అందువల్ల ప్రజల కొమగోలుశక్తి హెచ్చవుతోంది. ఇంతకన్న మేలు ఏమి కావాలి? కాంగ్రెసు విరోధులు కాంగ్రెసు వారుచేసిన మేళ్లను మరుగుపరచి, లేనిపోని అపోహలను అమాయకులైన కార్మికులలో కలిగిస్తున్నారు. అందువల్ల కార్మికులు కాంగ్రెసు విరోధుల, కార్మిక వంచకుల వలలో పడరాదని హెచ్చరించారు.

శ్రీ వేదాంతం లక్ష్మీకాంతం గారు గాంధిమహాత్ముని జీవిత మహత్సందేశాన్ని వివరించారు. శ్రీ రామచంద్రన్ గారు అన్న వస్త్రాల కొటకొలనుగూర్చి చెబుతూ ఎన్నడో కొలాయి కట్టిన గాంధీ దివ్య దృష్టి కాదా అని అడిగారు.

శ్రీ సోమేశ్వరరావుగారు కార్మికులు ఒక్కటిగ కలిగి ఉండాలని వేడుకొన్నారు.

కార్మికుల ప్రశ్నలకు నాయకులు సమాధాన మిచ్చాక సభ ముగిసింది.

మేయరు శ్రీ యస్. శివరాజ్

మదరాసు, సెప్టెంబరు 30: మదరాసు మేయరు శ్రీ యస్. శివరాజ్ గారు యీ వారాళ ఉదయం విమానంలో బొంబాయి వెళ్లారు. అక్కడనుంచి యీ వారాంతంలో వారు ఇంగ్లాండుకు వెళ్లవుద్దేశించియున్నారు.

రాష్ట్ర సహకార సభ

రాష్ట్రీయ సహకార మహాసభ క్రిస్టమసు సెలవులలో జరుగును, సెప్టంబయిలో జరుగదని రాష్ట్ర సహకార యూనియను వారు ప్రకటించిరి.

మదరాసు ధరలు

మదరాసు, అక్టోబరు 1:

పేసెంజర్: (531 పౌ॥ 1-కి ఎక్సు కోస్తా గిడ్డంగులు) క్రొత్తరకం పెసీకా (సేల్స్‌టాక్సుతో సహా) పక్కు మరగాను ఆఫీసువద్ద 97-0-0 అయితే, స్టాకు లేదు. ఇంగ్లీషు కాండి (500 పౌను గలది) 1-కి చెక్కురకంస్టాకులేదు. ఎక్సు పెల్లర్ (సేల్స్‌టాక్సుతో సహా) మదరాసు, "ఆఫీసు" 226-0-0 227-0-0 "బజారు" 235-0-0 టెంకాయమూసె 88 పౌనుగల డబ్బా స్టాకులేదు. అమందం మిల్కీ వైట్ ఎక్సుపెల్లరు పర్ ఇంగ్లీషుకాండి 500 పౌనులుగలది 275-0-0 చక్కెర: ఉయ్యూరు "స్టార్" 52-6-7, మోతిహారి 52-8-10. హుట్సా 52-3-9.

బంగారు-వండి: పేటి సువ్వాన్నం 1 గంటకు పవరను 1 కి ఎవ్వడ్డు బంగారు వల 68.0.0 పెద్దబంగారు కుంలం 99-12-0 మూసబంగారు 98-12-0 సీమ వండి తులము 100 కి (కి) 17.0-0 తులం వండి 1 కి 1-12 0

న్యూయార్కు డూపి మార్కెటు

న్యూయార్కు, సెప్టెంబరు 30:

న్యూయార్కు డూపి: అక్టోబరు 88 25/88.25 నవంబరు 88.10 / 88 10 డిసెంబరు 87.95/88 06 జనవరి 87.80/87.90 మార్చి 87.65/87.79 మే 87 14 / 87.14 జూలై 85 03/86 03 అక్టోబరు 82 95/82 95 డిసెంబరు 82 60/82.60 జనవరి 82.50 / 82.50. మార్చి 82.28/82.28.

మిల్లింగ్ గోధుమ	89.06
మార్చి (కరిన్నధర)	87.82
(కనిష్టధర)	87.47

ఇది ప్రాస్పెక్టసు కాదు, ప్రకటన మాత్రమే.

ఈ షేర్లు జారీచేయుటకు భారతదేశరక్షణ నిబంధన 94 'ఏ' క్రింద కేంద్రప్రభుత్వపు అనుమతిపొందడమైనది. సదరు ప్రభుత్వపు ఆర్డరు ప్రకారము బహిరంగముగా తనిఖీచేసికొనుటకుగాను పూర్తి ప్రతి ఒకటి కంపెనీ హెడ్డాఫీసులో ఉంచబడియున్నది. ఈ అనుమతి ఇవ్వటములో భారత ప్రభుత్వము ఇందు తెల్పబడిన ఏ స్కీముయొక్క ఆర్థిక సౌష్టవమునకుగాని, ఇందుచేసిన ఏ స్టేటుమెంటుయొక్క యథార్థతకుగాని వాటినిగురించి తెల్పిన అభిప్రాయముల యథార్థతకుగాని ఎట్టి బాధ్యతయు వహించుటలేదని నిస్పష్టముగా తెలిసికొనవలెను.

ప్రాస్పెక్టసు ప్రతి ఒకటి బొంబాయి జాయింటుస్టాకు కంపెనీల రిజిస్ట్రారుగారివద్ద దాఖలు చేయబడినది.

(చందాల జాబితా 1946 అక్టోబరు 1 వ తేదీన ఉదయం 11 గంటలకు తెరువబడి ముగించవచ్చునని డైరెక్టర్లు తలచినవెంటనే ముగింపబడును)

ది నేషనల్ ఇన్‌ఫర్‌మేషన్ అండ్ పబ్లికేషన్స్ లిమిటెడ్.

(1913 వ సం॥ పు ఇండియన్ కంపెనీల ఆక్టు VII క్రింద స్థాపింపబడినది)

అనుమతి పొందిన మూలధనము రు. 50,00,000
జారీచేసిన మూలధనము రు. 25,00,000

షేరు 1-కి రు 10/-లు చొప్పున 2,50,000 ల షేర్లక్రింద విభజింపబడినది.

పైన తెల్పినవాటిలో రు 6,10,000 ల మూలమొత్తం (ఫేస్‌వాల్యూ) కు 61,000 ల షేర్లు ఇప్పటికే అల్లాటు చేయబడినవి.

ఇప్పుడు ప్రజలు చందావేయుటకుగాను ఇచ్చుచున్నది షేరు 1-కి రు 10 ల చొప్పున 1,89,000 షేర్లు. ఇవి ఈక్రింద తెల్పినట్లు చెల్లించవలెను.

షేరు 1-కి దరఖాస్తుతో రు 2/8/-లు, అల్లాటుమెంటు అయిన వెంటనే రు 2/8/-లు, మిగిలినది ఒకమారుగగాని అనేక మార్లుగగాని డైరెక్టర్లు నిర్ణయించినప్రకారము.

డైరెక్టర్ల బోర్డు

1. నేట్‌ధరసీ. ఎం.ఖటావ్: లక్ష్మీబిల్డింగు, వెల్లార్డు ఎస్టేట్, బొంబాయి. డైరెక్టర్, ది తాతా మిల్సు కంపెనీ, లిమిటెడ్; ది తాతా హైడ్రోఎలక్ట్రిక్ పవర్ సప్లయి కంపెనీ లిమిటెడ్; ది తాతా పవర్ అండ్ స్టీల్ కంపెనీ లిమిటెడ్; ది తాతా ఆయిల్ మిల్సు కంపెనీ లిమిటెడ్; సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా లిమిటెడ్ etc etc, చైర్మన్.

2. శ్రీమతి సరోజినీనాయుడు: హైదరాబాదు (డక్కన్.)

3. శ్రీమతి కమలాదేవి చటోపాధ్యాయ: కాంగ్రెసు వర్కింగు కమిటీ సభ్యురాలు.

4. శ్రీగననిహారి ఎల్. మెహతా: 11. రాజన్ స్ట్రీట్ కలకత్తా. డైరెక్టర్, ఫత్వా-ఇస్లాంపూర్ రైల్వే కంపెనీ, లిమిటెడ్; చపర్‌ముఖ్-శిల్‌ఘాట్ రైల్వే కంపెనీ లిమిటెడ్; ది టెస్సైలైల్ మెషినరి కార్పొరేషన్ లిమిటెడ్. మానేజర్, ది సిండియా స్టీమ్ నావిగేషన్ కంపెనీ లిమిటెడ్.

5. శ్రీ యూసఫ్ మెహరాలీ బొంబాయి పూళ్ళ ఫౌజెట్ స్ట్రీటు, బొంబాయి.

6. శ్రీ జహంగీరు పి. పటేల్: పటేల్ హౌస్, చర్చిగేట్ స్ట్రీట్, బొంబాయి. డైరెక్టరు, ది న్యూఇండియా ఇన్‌స్యూరెన్సు కంపెనీ లిమిటెడ్, జి. క్లారిజి అండ్ కంపెనీ లిమిటెడ్, ఈస్టు ఇండియా కాటన్ అసోసియేషన్ లిమిటెడ్ etc etc.

7. కర్నల్ సర్ కైలాస్‌నారాయన్ హక్సార్: కె. టి. సి. ఐ. ఇ. 39, లోధిరోడ్, ఢిల్లీ, డైరెక్టర్, ది అసోసియేటెడ్ హోటల్సు ఆఫ్ ఇండియా లిమిటెడ్; మోతీలాల్ బిల్డింగు కార్పొరేషన్ లిమిటెడ్; సన్‌రైజ్ ఇన్‌వెస్టుమెంటు కంపెనీ లిమిటెడ్; etc etc.

8. శ్రీ హుమాయూన్ కబీర్: 26 అమీరాలీ అవెన్యూ, కలకత్తా. బెంగాల్ లెజిస్లేటివ్ కౌన్సిల్ మెంబరు.

9. శ్రీ గోవర్ధనదాస్ అగర్వాలా: జాన్ మాన్షన్, సర్ పి. ఎం. రోడ్, బొంబాయి. డైరెక్టర్, తేజ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్; ఇండియన్ నేషనల్ పిక్చర్స్ లిమిటెడ్ etc.

10. శ్రీమతి కుసుమనాయర్: 74 లక్ష్మీబిల్డింగు, సర్ పి. ఎం. రోడ్ బొంబాయి, మానేజింగు ఎడిటర్: ది నేషనల్ ప్రెస్ సిండికేట్, ఇండియా-మానేజింగు డైరెక్టరు

సలహాదారుల బోర్డు

1. డాక్టర్ రాజేంద్రప్రసాద్
2. సర్ ఎస్. రాధాకృష్ణన్
3. గౌరవనీయురాలు - శ్రీమతి విజయలక్ష్మి పండిట్
4. జయప్రకాశనారాయణ్
5. డా. జకీర్ హుస్సేన్
6. డా. జాన్ మత్తై
7. అమరనాథ్ ఝా
8. ఎం. ఆర్. మసాని
9. యూసఫ్ మెహరాలీ
10. డా. ఆర్. కె. ముఖర్జీ
11. డా. జె. సి. కుమారప్ప
12. ఫిరోజ్‌ఖాన్ నూన్
13. సయ్యద్ హుస్సేన్
14. ఎఫ్. పి. ఆంటియా
15. డా. ఇ. డబ్ల్యు. ఆస్కినాయకం
16. గౌరవ- డబ్ల్యు. ఎస్. బార్లింగే
17. ఎ. ఎస్. జుబారి
18. ఎన్. ఏ. త్రెల్వీ
19. అనిల్ కె చందా
20. ఎం. ఎల్. దుంత్వాలా
21. శంకరరావుదేవు
22. ఎం. అఫజల్ హుస్సేన్
23. ఎం. హోసన్
24. డా. వి. ఎస్. ఝా
25. కె. ఆర్. కృపాణీ
26. అశోక మెహతా
27. గౌరవ-పండిట్ లింగరాజమిశ్రా
28. డా. జ్వాలాప్రసాద్
29. జి. కె. సత్యార్థ్ మైత్
30. పట్టాభిసీతారామయ్య
31. గౌరవ- దివాన్ బహదూర్ ఎస్. పి. సింఘా
32. గౌరవ-శ్రీ ఎస్. సంపూర్ణానంద
33. డా. తారాచంద్
34. మహమ్మద్ యూనస్
35. సర్ అబ్దుల్ హలీమ్ ఘజ్నవీ
36. సత్యేంద్రనాథ్‌బోసు
37. యు. కె. ఓజా.

మేనేజింగు ఏజెంట్లు

నాయర్ ప్రెస్ సిండికేటు లి॥
74, లక్ష్మీ బిల్డింగు సర్. పి. ఎం. రోడ్, బొంబాయి.

రిజిష్టర్డు ఆఫీసు

74 లక్ష్మీబిల్డింగు, సర్. పి. ఎం రోడ్ బొంబాయి 1.

ఆడిటర్లు

మెసర్స్ బాట్లిబాయి అండ్ పురోహిత్, నేషనల్ ఇన్‌స్యూరెన్సు బిల్డింగ్సు హారక్ బీరోడు, బొంబాయి.

సొలిసిటర్లు

మెసర్స్ వాడియా ఘాండీ అండ్ కో, ఎస్. ఎం. వాడియా బిల్డింగు, 123, ఎస్ప్లనేడ్‌రోడ్, బొంబాయి.

బ్యాంకర్లు

1. ది ఇంపీరియల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా.
2. ది సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్.
3. ది భారత్ బ్యాంక్ లిమిటెడ్.
4. ది యునైటెడ్ కమర్షియల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్.
5. ది కనరా బ్యాంక్ లిమిటెడ్.
6. ది కొమిలా బ్యాంకింగు కార్పొరేషన్ లిమిటెడ్.

బ్రోకర్లు

1. బాట్లివాలా అండ్ కరాని, బొంబాయి.
2. హరి కిషోర్‌దాస్ లక్ష్మీదాస్, బొంబాయి.
3. కొతారి అండ్ సన్సు, ఆర్మీనియన్ స్ట్రీట్, మద్రాసు.
4. చిత్రా అండ్ కో, మద్రాసు.
5. ప్రేమరట్టన్ మోహట్టా, కలకత్తా.
6. సన్‌రైజ్ ఇన్‌వెస్టుమెంట్ కంపెనీ లిమిటెడ్, ఢిల్లీ.
7. హెచ్. సి. ధవాన్ అండ్ కంపెనీ, లాహోర్.
8. ఏ. మనోహర్ అండ్ కంపెనీ. మాక్‌లియోడ్ రోడ్, కరాచి.

ఉద్దేశ్యములు

ఈ కంపెనీ మెమొరాండం ఆఫ్ అసోసియేషనులో తెల్పిన సాధారణ ఉద్దేశ్యములతోను, ప్రత్యేకించి ఈ క్రింది ఉద్దేశములతోను స్థాపింపబడినది:

1. విద్యావిషయములు, గ్రామ విషయములు ఇతర విషయములను గురించి పుస్తకములు ప్రచురించుట.
2. ముద్రణవిషయమున అత్యంతాధునికమైన పద్ధతులన్నిటిని కలిగిన ప్రింటింగ్ ప్రెస్‌ను స్థాపించుట.
3. అమ్మకము, డిస్ట్రిబ్యూటింగ్ ఏజన్సీలు స్థాపించుట.

ప్రతి భారతీయుని అక్షరాస్యునిగా జేయుటకు సెంట్రల్ అడ్వయిజరీబోర్డు ఆఫ్ ఎడ్యుకేషన్ వారు 40 సం. ల వ్యవధి నేర్పరచినారు. కాని కేంద్రమున జాతీయ ప్రభుత్వము ఈ వ్యవధిని చాల తగ్గించవచ్చును.

సార్వజనీనవిద్య గ్రంథములకు అంతకంతకు గిరాకీ కలిగించును.

నేడే అనగా మనలో 100-కి 15 మంది మాత్రమే అక్షరాస్యులైనప్పుడే, మన పుస్తకములకొరకు విదేశ ముద్రాపకులవద్దకు పోవక తప్పకున్నది.

నేషనల్ ఇన్‌ఫర్‌మేషన్ అండ్ పబ్లికేషన్సు లిమిటెడ్ ప్రజాబాహుళ్యమునకు సారస్వతము తయారుచేయుటకుగాను ఏర్పరుపబడినది. విదేశముల కొరకు ప్రత్యేక సారస్వతము తయారు చేయబడును.

ప్లానింగు, పరిశోధనలు సలహాసంఘము (బోర్డు ఆఫ్ అడ్వయిజర్సు) తోడ్పాటుతో జరుగును. ఈ సలహాసంఘమున భారతీయులలో ఎన్నిక గనిన మేధావులు, రచయితలు, విద్యావేత్తలు ఉన్నారు.

అచ్చుపని ఉత్తమతరగతిగ జరుగుటకు గాను మిక్కిలి ఆధునికమగు ఉత్పత్తి విధానము లన్నిటిని కలిగిన ప్రింటింగ్ ప్రెస్సు నిర్వహింపబడును. ఇందుకు అవసరమైన ప్లాంటు, మెషనరీలు, రోటరీ, సిలిండర్ మెషీనులు, ఆఫ్‌సెట్టు, లిథో ప్లాంట్లు, బ్లాకులుచేయు పరికరములు మొదలయినవాటితో సహా దిగుమతిచేయుటకు ఆర్డర్లు ఇవ్వబడినవి.

శ్రీ జయప్రకాశనారాయణ, యూసుఫ్ మెహర్ ఆలీ, హుమాయూన్ కబీర్, సర్దార్ కె. యం. పనిక్కర్, శ్రీమతి కమలాదేవి ఛట్టోపాధ్యాయ మొదలగు సుప్రసిద్ధులచే రచింపబడిన పుస్తకములు ఇప్పటికే తయారయి, అచ్చులో నున్నవి. వివిధ విషయములను తెల్పు ఇతర పుస్తకములేగాక, పాఠ్యగ్రంథములక్రింద ఆమోదింపబడేయవలెనను ఉద్దేశ్యముతో విద్యావిషయకగ్రంథములు కూడ తయారు అగుచున్నవి. ప్రొఫెసర్ సి. యస్. వకీలుగారి సంపాదకత్వమున ఆర్థిక విషయములమీద వరుసను కొన్ని పుస్తకములు ప్రచురించుటకు కూడ యేర్పాటుచేయబడినది.

ప్రతి పాఠకునివద్దకును, కొనదగిన ప్రతి వానివద్దకును పుస్తకములు చేర్చుటకుగాను ఈ కంపెనీ స్వయముగా సేల్సు ఆర్గనైజేషనును మిక్కిలి అధునికమైన పద్ధతులమీద ఏర్పరుచును. గ్రామ సారస్వతము విద్యాధికారులద్వారా ప్రచారం చేయబడును. విశ్వవిద్యాలయములు గల పట్టణములలో పుస్తక పఠన-క్లబ్ కేంద్రములు స్థాపింపబడును. ఈ పద్ధతులవలన కంపెనీ పుస్తకములు అపూర్వముగ అమ్ముడవుట నిశ్చయము. ఇంతేగాక ఇతర పబ్లిషర్ల పుస్తకములు అమ్మిపెట్టి నందుకు కమిషన్లక్రింద బ్రహ్మాండమైన లాభములును చేకూరును.

మూలధనపు పెట్టుబడిమీద ప్రింటింగ్ ప్రెస్ మీద మాత్రమే 30% లాభము వచ్చునని అంచనా వేయబడినది. ప్రచురణములమీద 25% రాబడి కలుగునని తలపబడుచున్నది. ఈ రాబడి పుస్తక ప్రచురణ పెరిగిన కొలదిని అధికమగును.

సమర్థముగ పని జరుగుటకుగాను ప్రతి శాఖయు నిపుణులచే నడుపబడును.

సుప్రసిద్ధ గ్రంథకర్త్రి, పత్రికా రచయిత్రి అయిన శ్రీమతి కుసుం నాయరుగారి మేనేజింగు డైరెక్టర్‌షిప్ క్రింద, నాయర్ ప్రెస్ సిండికేట్ లిమిటెడ్ వారు మేనేజింగు యేజంట్లుగా యీ సర్కీమును జయప్రదముగా కొనసాగించుటకు మిక్కిలి తగియున్నారు. రెండున్నర సంవత్సరములు పైగా నేషనల్ ప్రెస్ సిండికేట్, ఇండియాకు, మేనేజింగు యెడిటరుగా వుండి ఆమె సుప్రసిద్ధ భారతీయ గ్రంథకర్తలు, రచనకారులు, రాజకీయవేత్తల సౌహార్దమును, అభిమానమును, చూరగొనియున్నది. అట్టి సౌహార్దతయు, సాహచర్యములు ఈ క్రొత్త కంపెనీకి గూడ లభించుచునే యుండగలవు. వ్యాపారము, విద్య, గ్రంథకర్తృత్వమున దేశములోని ప్రముఖులనుండియే బోర్డు ఆఫ్ డైరెక్టర్లు బోర్డు ఆఫ్ అడ్వయిజర్లుగా యేర్పడియున్నారు. వీరి కార్యనిర్వహణము, పర్యవేక్షణక్రింద, ఈ కంపెనీవారు భారత ప్రచురణ కార్యములో తప్పక వాసిగాంచగలరు.

కనీసచందా ప్రమాణము

కనీసపుచందా రు 2,50,000/-లు షేర్ వ్యాల్యూగల షేర్లుగా నిర్ణయింపబడినది.

బ్రోకరేజి, కమీషను

బ్రోకర్లకు, పార్టీలకు, వారి ద్వారాగాని, వారిముద్ర కలిగిగాని, చేరిన దరఖాస్తులమీద షేరు 1 కి నాలుగణాల వంతున బ్రోకరేజి చెల్లించుటకు డైరెక్టర్లు నిశ్చయించియున్నారు.

ప్రారంభ వ్యయములు

షేర్లమీద కంపెనీవారు చెల్లించవలసిన బ్రోకరేజిగాని కమీషన్‌గాని కాకుండ, ప్రారంభ వ్యయములు రు 25,000/-ల కంటె మించవని మదింపు వేయబడినది.

మేనేజింగు యేజంట్లు వారి పారితోషికము

కంపెనీ స్థాపించిన తేదీమొదలు మెసర్సు నాయర్ ప్రెస్ సిండికేట్ లిమిటెడ్ వారు కంపెనీకి 20 సంవత్సరముల వరకు మేనేజింగు యేజంట్లుగా నియమింపబడియున్నారు. అగ్రిమెంటు ప్రకారము వారి కివ్వబడు పారితోషికము దినువు తెలుపబడినది.

(a) సెలకు రు 1,500/-లు వంతున ఆఫీసు అలవెన్సు.

(b) ఇండియన్ కంపెనీస్ ఆక్టు 87 సి సెక్షన్ నిబంధనలకు అనుగుణముగా కంపెనీ సాలుసరి నికర లాభములలో నుండి 10% కమీషను.

డైరెక్టర్ల యింటరెస్టు

కంపెనీ మేనేజింగు యేజంట్లయిన నాయర్ ప్రెస్ సిండికేట్ లిమిటెడ్‌లో శ్రీమతి కుసుం నాయరుగారు సోల్ డైరెక్టరున్నూ శ్రీ గోవర్ధన్‌దాస్ అగర్‌వాల్‌గారు షేరు హోల్డరున్నూ అయియున్నారు. మేనేజింగు యేజంట్లసంస్థకు పారితోషికములో అంతవరకు వారు యింటరెస్టు కలిగియున్నారు.

షేర్లకు దరఖాస్తు

పదిషేర్ల యూనిట్లలోగాని, పదిషేర్ల గుణకారములలోగాని, షేర్లకు దరఖాస్తు, మామూలు ఫారములో పూర్తిచేసి, కంపెనీ రిజిష్టర్డు ఆఫీసునుండిగాని కంపెనీ బ్యాంకర్ల నుండిగాని, వారి బ్రాంచీలనుండిగాని, కంపెనీ బ్రోకర్ల నుండిగాని పొందవచ్చును.

ప్రాస్పెక్టస్, దరఖాస్తు ఫారములు, కంపెనీ రిజిష్టర్డు ఆఫీసునుండిగాని కంపెనీ బ్యాంకర్ల నుండిగాని, వారి బ్రాంచీలనుండిగాని, కంపెనీ బ్రోకర్ల నుండిగాని పొందవచ్చును.

షేర్లకు దరఖాస్తు

డైరెక్టర్లకు,

నేషనల్ యిన్‌ఫర్మేషన్ అండ్ పబ్లికేషన్సు లిమిటెడ్, బొంబాయి.

అయ్యా,

షేరు 1 కి రు 10/-ల వంతున.....షేర్లకు షేరు 1 కి రు 2/8/-ల వంతున రు .....లు డిపాజిటుగా యిందుతో నేను/మేము పంపుతూ, సదరు షేర్ల మొత్తముగాని, మీరు నిర్ణయించినంత తక్కువ మొత్తంగాగాని, కంపెనీ ప్రాస్పెక్టస్, మెమొరాండం అండ్ ఆర్టికిల్సు ఆఫ్ అసోసియేషన్ నియమనిబంధనల క్రింద, నాకు/మాకు అలాటుచేసి మెంబరుగా రిజిస్టరు చేయగలందులకు కోరుచున్నాను/ము. మిగతా అన్ని వాయిదాల సొమ్మును చెల్లించుటకు అంగీకరించుచున్నాను/ము.

పూర్తి పేరు.....

తండ్రి/భర్త పేరు.....

వృత్తి.....

అడ్రసు.....

సంతకము.....

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty Street, Madras.